కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-తెనాలి : నెహ్రూ రోడ్డులోని శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం 5వ రోజు కొనసాగాయి. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ అధికారిణి కాపూరి రమాదేవి అధ్యక్షత వహించారు. రాష్ట్ర పీర గ్రంథాలయశాఖ ఉపసంచాలకులు షేక్ పీర అహ్మద్, జిల్లా గ్రంథాలయ సంస్థ, గుంటూరు కార్యదర్శి ఎఫ్.ఎ.సి. కందుల ఝాన్సీలక్ష్మి ముఖ్య అతిథిలుగా పాల్గొని ఇప్పటి వరకు జరిగిన కార్యక్రమాలను పరిశీలించి తమ సంతృప్తిని వ్యక్తపరిచి తగు సూచనలు, సలహాలను అందించారు. విద్యార్థినీవిద్యార్థులకు క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ఈ నెల 20న బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ముగ్గులు పోటీలు

విశాలాంధ్ర-ఫిరంగిపురం: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఫిరంగిపురం శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు శనివారం ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ నెల 20వ తేది వరకు నిర్వహించనున్న వివిధ పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు విజేతలైన వారికి ప్రముఖుల చేతులు మీదుగా బహుమతులు పొందవచ్చని లైబ్రరి సిబ్బంది జేమ్స్‌బాబు, సైదా సాహేబ్, కృష్ణమూర్తి చెప్పారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ షాపులు తనిఖీ

విశాలాంధ్ర-తెనాలి : ఒకసారి వాడిపారేసే ప్లాస్టిక్ వస్తువులను వాడకుండా ప్రజలందరూ వాటికి దూరంగా ఉండాలని మున్సిపల్ కమీషనర్ ఎం.జశ్వంతరావు కోరారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ అమ్మే షాపులను, వాడే షాపులను మున్సిపల్ ప్రజారోగ్య సిబ్బంది ప్రతి రోజూ తనిఖీ చేసి అపరాధ రుసుం వసూలు చేస్తారని చెప్పారు. ఒకసారి పట్టుబడిన షాపులు రెండవసారి పట్టుబడితే రెట్టింపు అపరాధ రుసు ముతో పాటు సీజ్ చేస్తామని ఆయన తెలిపారు. మటన్, చికెన్ షాపులకు వెళ్లేటప్పుడు స్టీల్ బాక్స్‌లను తీసుకువెళ్ళాలని హితవు పలికారు. మటన్, చికెన్ షాపుల వారు అరటి ఆకులు, ఇస్తరాకులలో ప్యాక్ చేసి విక్రయించాలని సూచించారు. స్థానిక గాంధీచౌక్‌లోని షాపులను తనిఖీ చేసి ప్లాస్టిక్ వాడే షాపుల వారి దగ్గర అపరాధ రుసుము వసూలు చేశారు. కార్య క్రమంలో ఆకురాతి రామచంద్రరావు, యం.సుబ్బారావు, వి.రవీంద్ర, యస్.బాబూరావు, టి.సుష్మ, కె.నాగజ్యోతి, నగర దీపికలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లన్నీ గుంతలమయం

విశాలాంధ్ర, తెనాలి : జగన్ పాలనలో రాష్ట్రమంతా గుంతలమయం అయ్యింది. రోడ్లపై తట్ట కంకరగాని, తాపీ సిమెంట్ వేయలేని అధ్వాన స్థితిలో ప్రభుత్వముందని తాడిబోయిన హరికృష్ణ, హరిదాస్ గౌరీశంకర్ ఆరోపించారు. శనివారం తెనాలి నియోజకవర్గం టిడిపి, జనసేనల అధిష్ఠానం ఆదేశాల మేరకు టిడిపి, జనసేన సంయుక్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో తెనాలి, విజయవాడ ప్రధాన రహదారులు ఎంత అధ్వానంగా ఉన్నాయని ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందితో ప్రమాదాలు జరుగుతూ ప్రాణాలు సైతం కోల్పోయే స్థితిలో ఉన్నాయన్నారు. అధికారం చేపట్టి 4సంవత్సరాలు దాటిన ఒక్క గుంతని పూడ్చలేని చేతకాని దద్దమ్మ ప్రభుత్వమని, వైసిపి ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ నిరసిస్తూ స్థానిక ఎంఎల్ఏ అన్నాబత్తుని శివకుమార్‌కు అధ్వాన స్థితిలో ఉన్న రోడ్ల సంగతి గుర్తుండదు కాని విగ్రహాలు పెట్టడానికి, తెనాలి బండ్ కట్టడానికి మాత్రం కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేసే ఆలోచన తప్ప ఏం లేదన్నారు. ఇకనైనా మొద్దు నిద్ర వదిలి రోడ్ల మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. కార్యాక్రమంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో క్రీడోత్సవం

విశాలాంధ్ర-తాడికొండ: లాం సమీపంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో శనివారం రెండవ వార్షిక క్రీడోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రసంగించారు. బాల బాలికలు చిన్ననాటి నుండి చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని కోరారు. క్రీడల వల్ల శారీరక మానసిక వికాసం పెంపొందుతుందని అన్నారు. బాల బాలికల్లో పోటీ తత్వం అవసరమని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ పోటీలలో గెలుపొందిన బాల బాలికలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వైస్ చైర్మన్ చుక్కపల్లి రమేష్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషారాణి, కల్నల్ చంద్రశేఖర్, ప్రముఖ వైద్యులు యార్లగడ్డ సుబ్బరాయుడు, చుక్కపల్లి రాకేష్, ప్రియాంక తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వీధి కుక్కలను కట్టడి చేయండి మహాప్రభో...

విశాలాంధ్ర-పొన్నూరు: పట్టణంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. శనివారం తెల్లవారుజామున పట్టణ అంబేద్కర్ సెంటర్లో గుంపులు గుంపులుగా చేరి ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయి. విధులు నిర్వహించాలంటే భయానికి గురవుతున్నామని మున్సిపల్ సిబ్బంది ఆరోపిస్తున్నారు. వీధి కుక్కలు ఉన్నఫళంగా దాడి చేస్తాయని అధికారులు కుక్కలను కట్టడి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.పట్టణంలోని అన్ని వార్డుల్లో వీధి కుక్కల సమస్య నెలకొంది.

పీసీవోడీ సమస్యలపై కిట్స్‌లో అవగాహన సదస్సు

విశాలాంధ్ర-వట్టిచెరుకూరు: అత్యధిక మానసిక ఒత్తిడి, సమతుల్యత లేని జీవన విధానం, జన్యుపరమైన లోపాలు, సమయపాలన పాటించని ఆహారపు అలవాట్లు వల్ల పీసీవోడీ సమస్యలు ఏర్పడుతున్నాయని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఎన్.అనిత అన్నారు. ప్రతిపాడు నియోజకవర్గం, వట్టిచెరుకూరు మండలం పరిధి వింజనంపాడు వద్దగల కిట్స్ కళాశాలలో శనివారం పిసిఒడి సమస్యలపై అవగాహన సదస్సు ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సదస్సుకు రమేష్ హాస్పటల్ గైనకాలజిస్ట్ ఎస్.అనిత ముఖ్య అతిథిగా హాజరై, పీసీఓడీ సమస్యలపై సూచనలు, సలహాలు తెలియజేశారు. పిసిఒడి సమస్యల నుంచి తప్పించుకోవాలంటే ప్రతి ఒక్కరూ సమతుల్య ఆహారం, వ్యాయామం, అధిక ఒత్తిడి నుండి తప్పించుకోవడానికి యోగా వంటి కార్యక్రమాలు తమ రోజువారి జీవన విధానంలో ఒకటిగా చేర్చుకోవాల్సి ఉంటుందని సూచించారు. కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ, రోజువారి జీవితంలో ఏ పని చేసినా పూర్తి అవగాహనతో, ఇష్టపడి చేస్తే అధిక ఒత్తిడి నుండి తప్పించుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందని విద్యార్థినులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కోయి శేఖర్, ప్రిన్సిపల్ డాక్టర్ కె .హరిబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె.చంద్రారెడ్డి పాల్గొన్నారు.

పారదర్శకంగా కులగణన : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రజల సంక్షేమానికి అవసరమైన పాలసీలను తయారు చేయడానికి కులగణన ఎంతో తోడ్పడుతుందని భావించి రాష్ట్ర ప్రభుత్వం 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కులగణన-2023'ను చేపడుతున్నట్లు, ప్రజలందరూ ఏ విధమైన అపోహలకు లోనవకుండా అత్యంత పారదర్శకంగా ఈ సర్వే చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కులగణన-2023పై స్టేక్ హోల్డర్లతో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో కలెక్టర్, శాసన మండలి సభ్యులు లక్ష్మణ రావు, సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారి, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద రావు, కృష్ణ బలిజ, పూసల కార్పొరేషన్ చైర్ పర్సన్ కోలా భవానీ, విభిన్న ప్రతిభావంతులు సీనియర్ సిటీజన్ సహాయక కార్పొరేషన్ చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్, జిల్లా రెవెన్యూ అధికారి చంద్ర శేఖర రావు, ఆర్డీఓ పి.శ్రీఖర్, వివిధ కుల సంఘాల నాయకులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు కులగణన-2023 రౌండ్ టేబల్ సదస్సును ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కులగణన ఏ రకంగా జరుగుతుంది, దీని ఆవశ్యకత గురించి వివరించారు. ఇంతకు క్రితం దేశంలో 1931లో కుల గణన జరిగిందని, ఇటీవల బీహార్ రాష్ట్రంలో కులగణన జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన మేరకు కులగణన చేపట్టేందుకు ముందుగా జిల్లాలో ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి వారి సలహాలు, సూచనలు స్వీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఈ నెల 26వ తేది నుండి వారం రోజుల పాటు కులగణన చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా సచివాలయ సెక్రెటరీ, వాలంటీర్ వివరాలను సేకరిస్తారని తెలిపారు. సర్వే చేపట్టే సిబ్బందికి సంపూ ర్తిగా శిక్షణ అందిస్తారన్నారు. ప్రజలు తమ వాస్తవ వివరాలు స్వచ్ఛంధంగా తెలియజేయాలని కోరుతూ, ఇందుకుగాను ఎలాంటి ఆధారాలు అవసరం ఉండదని వివరించారు.

అనంతరం సదస్సులో పాల్గొన్న కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, కులసంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ కులగణన ఎంతో సాహసోపేతమైన చర్య అని, దీనిని తాము స్వాగతిస్తున్నట్లు తెలుపుతూ తమ సూచనలు, సలహాలు అందించారు. అనుభవం ఉన్న సిబ్బందితో కులగణన చేపట్టాలని, ఈ కులగణనపై గ్రామాల్లో, పట్టణాలలో ప్రజలకు అవగాహన కలిగేటట్లుగా ప్రచారం చేపట్టాలని సూచించారు. సంబంధించిన ప్రోఫార్మాలో సేకరించిన సమాచార కాపీని కుటుంబ సభ్యులకు అందించాలని సూచించారు. సదస్సులో చివరిగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల పెద్దలు, మేధావులు ఇచ్చిన సూచనలు ప్రభుత్వానికి నివేదించి మరింత మెరుగ్గా ఉన్న అంశాలను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధన రావు, సిపిఓ శేషశ్రీ, బీసీ కార్పొరేషన్ ఈడీ దుర్గాబాయి, వివిధ కుల సంఘాల పెద్దలు, మేధావులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విజ్ఞాన్స్‌కు జాతీయ స్థాయి పేటెంట్

విశాలాంధ్ర-గుంటూరు: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకు జాతీయ స్థాయి పేటెంట్ మంజూరయ్యిందని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ నాగభూషణం శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ జీ శ్రీనివాసరావు, జేఎన్‌టీయూ కాకినాడలోని ఈఈఈ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ప్రొఫెసర్ ఎస్.శివనాగరాజులు సంయుక్తంగా ప్రతిపాదించిన " హైబ్రిడ్ ఆటో రిక్షా" అనే అంశానికి ప్రముఖ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఇండియా అథారిటీ పేటెంట్‌ను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిందన్నారు. వీరు ప్రతిపాదించిన ఈ పేటెంట్‌కు 20 సంవత్సరాల పాటు హక్కులు ఉంటాయని పేర్కొన్నారు. ఈ పేటెంట్ వలన హైబ్రిడ్ ఆటో రిక్షాల సహాయంతో దేశంలోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో శబ్ద, కాలుష్య రహిత రవాణా వ్యవస్థను అందించవచ్చునన్నారు. ఆటో రిక్షాల నిర్మాణంలో గణనీయమైన మార్పులు అవసరం లేకుండా ఎలక్ట్రిక్ హైబ్రిడ్ ఆటో రిక్షాను అభివృద్ధి చేయవచ్చునన్నారు. అదే సమయంలో సోలార్ బ్యాటరీ చార్జ్ సిస్టమ్ సహాయంతో విద్యుత్ శక్తిని కూడా ఆదాచేయవచ్చని తెలియజేశారు. దీని సహాయంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఉపాధిని అందించవచ్చునని వెల్లడించారు. జాతీయ స్థాయి పేటెంట్ పొందిన రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ జీ.శ్రీనివాసరావును విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ ప్రత్యేకంగా అభినందించారు.

ఆస్తులు అటాచ్మెంట్ సిగ్గు చేటు : సాయికృష్ణ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్తులతో పాటు సామాన్య ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని సిఐడి చీఫ్ సంజయ్ కుమార్ పబ్లిక్ సెర్వెంట్ అన్నవిషయాన్ని గుర్తెరిగి పని చెయ్యాలెగాని ముఖ్యమంత్రి వద్ద స్వామి భక్తి కోసం భావప్రకటనా స్వేచ్ఛను హరిస్తూ పౌరలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా కాదని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేసారు. రాష్ట్రంలో సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేఖంగా పోస్టులు పెడితే సామాన్య ప్రజల ఆస్తుల సైతం అటాచ్ చేస్తామని సిఐడి చీఫ్ సంజయ్ కుమార్ బెదిరింపు వ్యాఖ్యలను ఖండిస్తూ సాయి కృష్ణ ఆధ్వర్యంలో ప్రజల ఆస్తులు కాపాడుకొవాలంటూ వినూత్న రీతిలో స్కిట్ ప్రదర్శిస్తూ పూర్వ కాలంలో ఏవిధంగా నెల మాణిగల్లో పూడ్చిపెట్టుకునేవారో అదే పరిస్థితిని రాష్టంలో తిరిగి వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలను అడ్డం పెట్టుకొని తీసుకొచ్చారని ట్రంకు పెట్టెలో వివిధ రకాల సామానులు ఆస్తులు పూడ్చి పెట్టి జరుగుతున్న పరిస్థితులను ఎండగట్టారు. అధికార పార్టీకి కొమ్ము కాసేవిధంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే ఆస్తులు అటాచ్మెంట్ చేస్తామనడం సిగ్గు చేటని అన్నారు. షేక్ ఫిరోజ్, నాగుల్ మీరా బాబు, కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

350 మంది పేషంట్లకు ఉచితంగా మందులు పంపిణి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సహకార బ్యాంకింగ్ రంగంలో ది విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ సరికొత్త చరిత్ర సృష్టించటంతో పాటు సేవా సంక్షేమ రంగంలో విలువైన ఖాతాదారులను దృష్టిలో పెట్టుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు బ్యాంక్ మేనేజర్ కె.బుల్లి కుమార్ పేర్కొన్నారు. శనివారం కొరిటిపాడు సెంటర్‌లో ఉన్న ది విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ గుంటూరు శాఖ, రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెనిటేనియల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 350 మంది పేషంట్లకు పలు రకాల పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ బుల్లి కుమార్ మాట్లాడుతూ 1916లో స్థాపించిన విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ ప్రస్తుత చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు సారథ్యంలో జాతీయ బ్యాంకుల కంటే అన్ని రకాల డిపాజిట్లుపై అధిక వడ్డీ ఇస్తున్నట్లు చెప్పారు. బంగారం, గృహ నిర్మాణాలు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, వృత్తి, వ్యాపార రంగాలతో పాటు అన్ని రకాల రుణాలు తక్కువ వడ్డీకి అందిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీనివాసరావు, కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ పివి రమణ రావు, జోనల్ మేనేజర్ సిహెచ్ వి సుబ్రహ్మణ్యం, సంగటిగుంట బ్రాంచ్ మేనేజర్ కనకారావు, పి. శిరీష, అధికారులు, సిబ్బంది, డాక్టర్ కోట ప్రగతి, డాక్టర్ గాజుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో రహదారులు అధ్వానం: డా॥నిమ్మల

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జగన్ ప్రభుత్వ నాలుగున్నర సంవత్సరాల కాలంలో గుంటూరు రహదారులు అత్యంత అధ్వాన్న స్థితికి చేరుకున్నాయని టీడీపీ సీనియర్ నేత, ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ నిమ్మల శేషయ్య విమర్శించారు. శనివారం గుజ్జనగుండ్లలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలో ఇద్దరు శాసనసభ్యులు అధికార పార్టీకి చెందిన వారైనా కార్పొరేషన్‌లో వైసీపీ మేయర్ ఉన్న రహదారులు అత్యంత అధ్వాన్నంగా ఉండటం వారి అసమర్ధ పాలనకు నిదర్శనం అన్నారు. మేయర్ డివిజన్లోని రహదారులు నరకానికి నక ళ్లుగా మారాయని డాక్టర్ శేషయ్య విమర్శించారు. పశ్చిమ నియోజకవర్గంలోని ప్రధాన ప్రాంతాలైన ఏటి అగ్రహారం, శ్రీనివాసరావుపేట లాంటి అనేక ప్రదేశాలలో రహదారులు నిర్మించడంలో వైసీపీ పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో ఒకే వీధిలో సగం రోడ్లు నిర్మించి, సగం రోడ్లను నిర్మించకపోవడం పాలకుల, కాంట్రాక్టర్ల అవినీతికి పరాకాష్ట అన్నారు. గుంటూరు నగరాన్ని గుంతల నగరంగా మార్చిన ఘనత వైసిపి పాలకులదే అని ఆయన ఎద్దేవా చేశారు.

సాంబయ్యకు సీపీఐ నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-మంగళగిరి : చినకాని ఎన్నారై హాస్పటల్లో అనారోగ్యం నిమిత్తం చికిత్స తీసుకుంటున్న సీపీఐ సీనియర్ నాయకులు కోడూరు సాంబయ్యను శనివారం ఎన్నారై హాస్పటల్‌కి వెళ్లి పరామర్శించిన సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, అనంతరం డ్యూటీ డాక్టర్‌తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. పరామర్శించిన వారిలో బాపనపల్లి అంజిబాబు, దేవర వెంకటేశ్వరరావు, తోట సుబ్బారావు ఉన్నారు.

రోడ్ల దుస్థితిపై టీడీపీ-జనసేన ఆందోళన

విశాలాంధ్ర-మంగళగిరి: కనీసం రహదారుల్లో చిన్న చిన్న గోతులను కూడా పూడ్చలేని దుస్థితిలో ఈ చేతకాని ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త నందం అబద్దయ్య, నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. రహదారుల దుస్థితిపై మంగళగిరి పట్టణంలో టీడీపీ, జనసేన సంయుక్తంగా 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది' పేరుతో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. తెనాలి ఫ్లైఓవర్ దగ్గర కృష్ణ వాటర్ పంపింగ్ హౌస్ ఎదుట మంగళగిరి-తెనాలి ప్రధాన రహదారిపై ఉన్న గుంతల వద్ద బైఠాయించి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. గుంతల వద్ద వై ఎ పి హేట్స్ జగన్ బోర్డు పెట్టి వినూత్నంగా నిరసన తెలిపారు.

హిందూ ఫార్మశిలో 'ఆక్సిజన్ థెరపీ'పై అవగాహన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : హిందూ ఫార్మశి కళాశాలలో జాతీయ సేవా సంస్థ, ఫార్మశి ప్రాక్టీసు విభాగం సంయుక్తంగా 'ఆక్సిజన్ థెరపీ'పై అవగాహన సదస్సు నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ పల్మనాలజీ విభాగాధిపతి, హిందూ ఫార్మశి కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ ఆర్.రామకృష్ణ ఆక్సిజన్ ఆవిష్కరణ, తయారు చేయు విధానం, భద్రపరచటం, మనం తీసుకునే ఆహార పదార్థాల వినియోగంలో ఆక్సిజన్ పాత్ర గురించి తెలియజేశారు. అలాగే సీఓపీడీ, హైపోక్సియా లాంటి శ్వాస సంబంధిత వ్యాధులు, గుండెపోటు, అనీమియా, తీవ్రమైన కాలిన గాయాల చికిత్స, కార్బన్ మోనాక్సైడ్ పాయిజనింగ్ చికిత్సకు ఉపయోగపడుతున్నట్లు ఆక్సిజన్ థెరపీకి అవసరమైన మెడికల్ డివైసెస్, వాటి వినియోగ పద్ధతులను గురించి పవర్ పాయింట్ ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం అధ్యాపకులు డాక్టర్ రామకృష్ణను శాలువాతో ఘనంగా సత్కరించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, హెచ్ఓడీ డాక్టర్ కె.హేమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

కులగణన హర్షించాల్సిందే..



విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుల గణన జర గటం ఇదే మొదటి సారి అని, ఇది హర్షించదగిన విషయం అని, ప్రధానంగా బీసీలకు ఎస్సీలకు ఎస్టీలకు, మైనార్టీలకు సామాజిక రాజకీయ ఆర్థిక రంగాలలో కులాల సంఖ్యకు దామాషా ప్రాతిపదికన ఉపయోగిస్తుందని సామాజికవేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజా సుందర్ బాబు అభిప్రాయపడ్డారు. ఏపీ రాష్ట్ర కులగణన-2023 కు సంబంధించి శనివారం స్థానిక రెవిన్యూ కళ్యాణ మండపంలో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో రాజా సుందర్ బాబు మాట్లాడుతూ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన దగ్గర నుండి నేటి వరకు కూడా బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు లేకుండా పోయాయని, వారు సమాజంలో ఎంత సంఖ్యలో ఉన్నారో ఇప్పటివరకూ తెలియ కుండా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో ఏ ప్రభుత్వం కూడా కులగణన చేపట్టలే దని బీహార్ రాష్ట్రంలో మాత్రం అక్కడ ఉన్న బీసీ ముఖ్యమంత్రి కుల గణన చేశారని అన్నారు. ముఖ్యమంత్రి జగ న్మోహన్ రెడ్డి కుల గణనను చేపట్టడం చారిత్రాత్మకమైన విషయమని అన్నారు. జిల్లాలో కులగణన జరిగే సందర్భంలో ఉత్పన్నమయ్యే సమస్యలను అధిగమించటానికి మండల స్థాయిలోనూ డివిజన్ స్థాయిలోనూ జిల్లా స్థాయిలోనూ ప్రత్యేక సేల్స్‌ను ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ని కోరుతూ రాజా సుందర్ బాబు వినతిపత్రం సమర్పించారు. సమావేశంలో ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు తిప్పబోతుని గోవిందు, బహుజన మహాసభ నాయకులు జి.ఆర్ భగత్ సింగ్, బీసీ కులాల సీనియర్ నాయకులు వైకె, దళిత బహుజన ఫ్రంట్ నాయకులు కొరివి వినయ్ కుమార్, అనేక కులాల తమ తమ సమస్యలను చెప్పారు.

పరిశోధనా రంగంలో నూతన అవిష్కరణలు అవసరం

విశాలాంధ్ర-మంగళగిరి: పరిశోధనా రంగంలో నూతన ఆవిష్కరణలు దేశ పురోగతికి దోహదపడతాయని, ఆదిశగా యువ శాస్త్రవేత్తలు, పరిశోధన రంగ విద్యార్థులు అడుగులు వేయాలని ఐఐఎస్‌సీ (బెంగుళూరు) సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ శివ ఉమాపతి సూచించారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శనివారం మధ్యాహ్నం ఏడో రీసెర్చ్ డే వేడుకలు జరిగాయి. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా జ్యోతి ప్రజ్వలన చేసి రీసెర్చ్ డే కార్యక్రమాన్ని ప్రారంభించారు. దృశ్యమాధ్యం పద్ధతిలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ శివ ఉమాపతి పరిశోధన రంగ విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. శాస్త్రీయ పరిశోధనలు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులుగా మారుతాయని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా అండర్‌గ్రాడ్యూయేట్ స్టడీస్‌లో పరిశోధనల ప్రాముఖ్యతను వివరించారు. పరిశోధనలు విస్తృత పరిచేందుకు యూనివర్సిటీ చేస్తున్న కృషిని వైస్‌చాన్సలర్ మనోజ్‌కుమార్ అరోరా తన ప్రసంగంలో వివరించారు. అనంతరం యూనివర్సిటీ రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజితాబా వర్సిటీ పరిశోధన ప్రగతి వేదికలను ప్రకటించారు. అనంతరం పరిశోధనలకు సంబంధించిన ప్రత్యేక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా పేపర్ ప్రజెంటేషన్ పోటీల్లో విజేతలైన పరిశోధన రంగ విద్యార్థులకు బంగారు, రజత పతకాలు అందజేశారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీతోపాటు, వివిధ యూనివర్సిటీల విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. 33 మందికి బంగారు పతకాలు, 26 మందికి రజత పతకాలు లభించాయి. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆర్.ప్రేమ్‌కుమార్, డీన్ డాక్టర్ విష్ణుపద్దు, కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ రాజపాండ్యన్, డాక్టర్‌సునిల్ చినదొరై, డాక్టర్ మంజుల, ప్రొఫెసర్ జయ శీలన్ తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

కలకోటి అంజనా దేవి, భర్త.సుధాకర రెడ్డి అను నేను డోర్.నెం:4-8-96, కారణంవీధి, కొరిటీపాడు, గుంటూరు నందు నివాసం ఉంటున్నాను. ది.18-11-2023న కొరిటీపాడు నుండి అరండల్ పేటకు ఆటోలో వెళ్లి వస్తున్న క్రమంలో నాప్రాపర్టీ లింక్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెంబర్:2480/1990 ఒరిజినల్ దస్తావేజులు ఉన్న సంచి పోయినది. ఎంత వెతికినా దొరకలేదు.దస్తావేజులు ఉన్న నా సంచి దొరికిన వారు తెచ్చి ఇవ్వగలరని విజ్ఞప్తి చేస్తున్నాను.

పిల్లి పోతురాజు, అడ్వకేట్ & నోటరీ
ఫోన్. నెం. 9949929383

బహిరంగ ప్రకటన

నాక్షయింటు అయిన Tamilnad Mercantile Bank Limited, Guntur బ్రాంచ్ వారి సూచనలమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి బాపనపల్లి అనిత కుమారి గారు ది.18-02-2022న విక్రయ దస్తావేజు నెంబరు 1882/2022 యస్.ఆర్.ఓ.గుంటూరు ద్వారా గుడివాడ సుశీలాదేవి @ గుడివాడ సుశీల వగైరాల వలన విక్రయం పొందియున్నారు. సదరు బాపనపల్లి అనిత కుమారి గారు అట్టి ఆస్తికి చెందిన ఒక ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు అయిన 338/1953 యస్.ఆర్.ఓ. గుంటూరు గల డాక్యుమెంటు పోయినదని, దొరకలేదని తెలిపియున్నారు. కావున ఎవరికైనా పోయిన దస్తావేజుపై గాని, షెడ్యూలు ఆస్తిపై గాని, మంజూరు చేసిన ఋణంపై గాని ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు వగైరాలు వున్నచో 15 రోజుల లోపు వ్రాతపూర్వ కంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయవలెనని గడువులోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్పేచిఆస్తిగా భావించి లోను మంజూరు చేయబడునని మరియు గడువు అనంతరము వచ్చు అక్షేపణలు వగైరాలు నాక్షయింటు హక్కులను బైండు చేయజాలవు.

షెడ్యూలు:గుంటూరు డి॥, గుంటూరు సబ్.డి॥, జి.యం.సి. ఏరియాలో చేరిన రామచంద్రపుర అగ్రహారం ఏరియాకు చెందిన నల్లి పట్నంబజారు మునిసిపల్ పాత వార్డు నెం.16రు, కొత్త వార్డు నెం.21రు, బ్లాకు నెం.5రు. టి.యస్.నెం.292రు. విస్తీర్ణం చ.అ.242లు మింజుమలె చ.గ.25-1/4లు స్థలము యిందలి పాత అసెస్మెంటు నెం.31765రు, ప్రస్తుత మునిసిపల్ అసెస్మెంటు నెం.1021098098రు, డోరు.నెం.24-3-72రు చ.గ.25 1/4 స్థలము అందలిపాపుకు హద్దులు.**తూర్పు:** వేములు శ్రీనివాసరావు గారి షాపుకు, యీ విక్రయపు ఆస్తి కొట్టుకు మధ్య ఉన్న సరాసరి.జాయింటు షరాఖత్తు గోడహద్దు అ.21-4లు, **దక్షిణం:** వనమా ఆదిలక్ష్మమ్మ గారి దాబా వర నందు స్థలం, యీ విక్రయపు కొట్టు గోడ హద్దు,అ.10-8లు.**పడమర:**శ్రీ గుంటూరు లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం తాలూకు పెంకుటి కొట్టు పంచ పాళీ స్థలమునకు, యీ విక్రయపు కొట్టు పంచపాళీ స్థలమునకు మధ్య ఉన్న జాయింటు సరాసరి షరాఖత్తు గోడహద్దు అ.21-4లు, **ఉత్తరం:**మునిసిపల్ రోడ్డు హద్దు,అ.10-8లు.

K.N.M. KISHORE, Advocate
3/2 Brundavan Gardens, Guntur. Cell :98485 70106.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

కేఎల్‌యూలో గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-తాడేపల్లి: కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో గ్రంథాలయ జాతీయ వారోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించినట్లు లైబ్రేరియన్ డాక్టర్ కె.తాతారావు ఒక ప్రకటనలో తెలిపారు. వర్శిటీ విద్యార్థులతో పాటు జిల్లాలోని తెనాలితో పాటు పలు గ్రామాలకు పాఠశాల విద్యార్థుల ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని ఆయన తెలిపారు.ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.శారద ముఖ్య అతిథిగా హాజరయి ప్రసంగించారు. అనంతరం వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, పిఅండ్‌డి డీన్ డాక్టర్ వి.రాజేష్ మాట్లాడుతూ కెఎల్ యూనివర్శిటీలో ఉన్న సెంట్రల్ లైబ్రరీకి అత్యాధునిక టెక్నాలజీని అనుసంధానం చేసి పూర్తిగా కంప్యూటరైజ్డ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారథివర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, పి అండ్ డి అసోసియేట్ డీన్లు డాక్టర్ జిఆర్కే. ప్రసాద్, డాక్టర్ బ్రహ్మాచారి, డాక్టర్ ఇంతియాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

SOUTH INDIAN Bank

రీజినల్ ఆఫీస్, హైదరాబాద్. నం.157/6, మొదటి అంతస్తు, సిహెచ్ఎఐ కాంప్లెక్స్, స్టాఫ్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సిఖ్ విలేజ్, డైమండ్ పాయింట్, సికింద్రాబాద్- 500 009.

అనుబంధం-4-ఎ-నిబంధన 8 (6) నిబంధనలు చూడుము
స్థిర ఆస్తుల విక్రయం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 8(6)తో చదివి సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం -2002 కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు వేలం విక్రయ నోటీసు.

ఇందుమూలంగా ప్రత్యేకించి దిగువ పేర్కొన్న రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా... రుణగ్రహీతలు/హామీదారులు **1) శ్రీమతి మంచికలపూడి రజని, భర్త ఎం. శ్రీనివాసరావు, ఎం/ఎస్. శ్రీ లక్ష్మీ సౌభాగ్య అగ్రోస్ యజమాని,** ఫ్లాట్ నం: 509/ఎ, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్స్, 6వలైన్, రాజేంద్రనగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్-522007 మరియు ఫ్లాట్ నం: 09, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్స్, 6వలైన్, రాజేంద్రనగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్-522007 నందు కూడా **2) శ్రీమతి అలపాటి మోహినీదేవి, భర్త ఎ.గోపాలకృష్ణ, ఎం/ఎస్. లక్ష్మీ పద్మావతి ఆగ్రోస్ యజమాని,** డి.నం.:2-1-64, రామాలయం దగ్గర, స్తంభాల గరువు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్-522 004, **3) శ్రీ మంచికలపూడి శ్రీనివాసరావు,** ఫ్లాట్ నం: 09, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్స్, 6వలైన్, రాజేంద్రనగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్-522007 మరియు ఫ్లాట్ నం: 509/ఎ, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్స్, 6వలైన్, రాజేంద్రనగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్-522007 నందు కూడా **4) అలపాటి గోపాలకృష్ణ,** డి.నం.:2-1-64, రామాలయం దగ్గర, స్తంభాల గరువు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్-522 004 ల నుంచి **సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు** బకాయి పడిన మొత్తం భవిష్యత్తు వడ్డీ మరియు వ్యయాలతో 31.07.2023 నాటికి **ఎం/ఎస్. శ్రీ లక్ష్మీ సౌభాగ్య అగ్రోస్, యజమాని శ్రీమతి మంచికలపూడి రజని ఖాతాలో రూ.7,14,61,578.60 (ఏడు కోట్ల పద్నాలుగు లక్షల అరవై ఒక్కవేల ఐదు వందల డెబ్బై ఎనిమిది రూపాయల అరవై పైసలు మాత్రమే)** మరియు ఎం/ఎస్. లక్ష్మీ పద్మావతి అగ్రోస్ యజమాని శ్రీమతి అలపాటి మోహినీ దేవి ఖాతాలో **రూ.7,28,18,123.11 (ఏడుకోట్ల ఇరవై ఎనిమిది లక్షల పద్దెనిమిది వేల నూట ఇరవైమూడు రూపాయల పదకొండు పైసలు మాత్రమే)**లను తిరిగి రాబట్టుట కొరకు తేదీ: 15.06.2022న ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, రీజనల్ ఆఫీస్, హైదరాబాద్ అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోబడిన, **ది సౌత్ ఇండియన్ బ్యాంక్ గుంటూరు** బ్రాంచ్‌కు తాకట్టుపెట్టిన/అధీనము చేయబడిన ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తులను తేదీ: 12.12.2023న **"ఎచ్చట ఉన్నది ఉన్నట్లు", "ఏదైతే ఉన్నదో అది", "అచ్చట ఉన్నది ఏదైనా"** ప్రాతిపదికపై విక్రయించబడుచున్నవి. అమ్మకానికి పెట్టిన ఆస్తుల రిజర్వు ధర మరియు ధరావత్తు సొమ్ము డిపాజిట్ వివరాలు కింద పేర్కొనడమైనది:

స్థిర ఆస్తుల వివరాలు

ఆస్తి వివరాలు/ఆస్తి యజమానిపేరు

ఐటెమ్ నం.1- శ్రీ అలపాటిగోపాల కృష్ణ పేరు మీద, గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, అమరావతి సబ్-జిల్లా, తాడికొండ మండలం, పాములపాడు గ్రామ పంచాయతీ, పాములపాడు గ్రామ డి.నం: 182/ఎ, 189 మరియు 197 ఆధారంగా ఉన్న (1 ఎకరం 62 1/2 సెంట్లు + 68 సెంట్లు +67 సెంట్లు) మొత్తం 2 ఎకరాల 97 1/2 సెంట్ల భూమి మొత్తంగా. అమరావతి ఎస్ఆర్ఓ. నందు 28.02.2015 నాటి సేల్ డీడ్ నెం. 1408/2015లో మరింత విపులంగా వివరించబడింది మరియు: **1 ఎకరం 62 1/2 సెంట్ల భూమి సరిహద్దులు:** ఉత్తరం: వడ్లమూడి పున్నారావుకి చెందిన భూమి, దక్షిణం: చల్లా శివ నాగి రెడ్డికి చెందిన భూమి, తూర్పు: సర్కార్ డొంక, పడమర: శ్రీ అలపాటి గోపాల కృష్ణ యొక్క 2వ అంశం కింద ఆస్తి. **68 సెంట్ల భూమి సరిహద్దులు:** ఉత్తరం: సర్కార్ డొంక, దక్షిణం: శ్రీ అలపాటిగోపాల కృష్ణకు చెందిన క్రింది 3వ ఐటమ్ ఆస్తి. తూర్పు: సర్కార్ డొంక, పడమర: వలేటివెంకటేశ్వర్లు భూమి. **67 సెంట్ల భూమి సరిహద్దులు:** ఉత్తరం: పైన శ్రీ అలపాటిగోపాల కృష్ణ 2వ అంశం ఆస్తి, దక్షిణం: వడ్లమూడి పున్నారావు భూమి, తూర్పు: సర్కార్ డొంక, పశ్చిమం: వలేటి వెంకటేశ్వర్లుకు చెందిన భూమి.

ఐటెమ్ నం.2 : శ్రీ అలపాటి గోపాల కృష్ణ పేరు మీద గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, అమరావతి సబ్-జిల్లా, తాడికొండ మండలం, పాములపాడు గ్రామపంచాయతీ పాములపాడు గ్రామంలోని డి.నం: 203/బి2 ఆధారంగా ఉన్న 2 ఎకరాల 95 సెంట్ల భూమి (2 ఎకరాలు+95 సెంట్లు) మొత్తంగా. అమరావతి ఎస్ఆర్ఓ నందు 28.02.2015 నాటి సేల్ డీడ్ నెం. 1409/2015లో మరింత విపులంగా వివరించబడింది మరియు **2 ఎకరాల భూమి సరిహద్దులు:** ఉత్తరం: మంచికలపూడి శ్రీనివాసరావు & శ్రీ అలపాటి గోపాల కృష్ణ ఆస్తి, దక్షిణం: గోనెపూడివెంకట కృష్ణారావు ఆస్తి, తూర్పు: బిక్కి హైమవతి &ఇతరుల భూమి, పడమర: సర్కార్ డొంక. **95 సెంట్ల భూమి సరిహద్దులు:** ఉత్తరం: మంచికలపూడి శ్రీనివాసరావు భూమి, దక్షిణం: శ్రీ అలపాటి గోపాల కృష్ణ ఆస్తి, తూర్పు: చల్లా శివ నాగి రెడ్డి భూమి, పశ్చిమం: మంచికలపూడి శ్రీనివాసరావు భూమి.

ఐటెమ్ నం.3 : శ్రీ అలపాటి గోపాల కృష్ణ పేరు మీద గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, అమరావతి సబ్-జిల్లా, తాడికొండ మండలం, పాములపాడు గ్రామపంచాయతీ పాములపాడు గ్రామంలోని డోర్ నం: 203/ఎ2 (భాగం) మరియు 202/ఇ (భాగం) కలిగిన 2 ఎకరాల 90 సెంట్ల భూమి మొత్తంగా.అమరావతి ఎస్ఆర్ఓ. నందు 28.02.2015 నాటి సేల్ డీడ్ నెం. 1410/2015లో మరింత విపులంగా వివరించబడింది. **సరిహద్దులు:** ఉత్తరం: మంచికలపూడి శ్రీనివాసరావు భూమి, దక్షిణం: బత్తుల వెంకటరత్నం విక్రయించిన భూమి, తూర్పు: మోదడుగు నరసింహారావు భూమి, పశ్చిమం: బత్తుల వెంకటవాసు భూమి.

ఐటెమ్ నం.4 : శ్రీ అలపాటి గోపాల కృష్ణ పేరు మీద గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, అమరావతి సబ్-జిల్లా, తాడికొండ మండలం, పాములపాడు గ్రామపంచాయతీ పాములపాడు గ్రామంలోని డోర్ నం: 189లో ఉన్న 1 ఎకరం 71 సెంట్ల భూమి మొత్తంగా. 06.01.2015 నాటి సేల్ డీడ్ నెం. 158/2015లో మరింత విపులంగా వివరించబడింది **సరిహద్దులు:** ఉత్తరం: షేక్ జలీల్ సాహెబ్ భూమి, దక్షిణం: షేక్‌ఫాతిమా బీ భూమి, తూర్పు: వెంకటరావు భూమి , పశ్చిమం: పి చలపతి భూమి.

ఐటెమ్ నం.5 : శ్రీ మంచికలపూడి శ్రీనివాసరావు పేరిట గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, అమరావతి సబ్-జిల్లా, తాడికొండ మండలం, పాములపాడు గ్రామపంచాయతీ పాములపాడు గ్రామంలోని డోర్ నం: 203/ఎ2 (భాగం), 202/ఇ (భాగం) కలిగిన 75 సెంట్ల భూమి మొత్తంగా. అమరావతి ఎస్ఆర్ఓ యొక్క 28.02.2015 నాటి సేల్ డీడ్ నం. 1403/2015లో మరింత విపులంగా వివరించబడింది. మరియు **సరిహద్దులు:** ఉత్తరం: వడ్లమూడి పున్నారావు భూమి, దక్షిణం:అలపాటి గోపాల కృష్ణ భూమి , తూర్పు: ఎం నరసింహారావు భూమి, పశ్చిమం: బత్తుల వెంకటవాసు భూమి.

ఐటం నం. 6 : శ్రీ మంచికలపూడిశ్రీనివాసరావు పేరిట గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, అమరావతి సబ్-జిల్లా, తాడికొండ మండలం, పాములపాడు గ్రామపంచాయతీ పాములపాడు గ్రామంలోని డోర్ నం: 203/బి2 (భాగం) కలిగిన 18 సెంట్ల భూమి మొత్తంగా. అమరావతి ఎస్ఆర్ఓ. యొక్క తేదీ 28.02.2015 నాటి సేల్ డీడ్ నెం.1404/2015 లో మరింత విపులంగా వివరించబడింది. మరియు **సరిహద్దులు:** ఉత్తరం: మంచికలపూడి శ్రీనివాసరావు భూమి 1 ఎకరం 86 సెంట్లు, దక్షిణం: అలపాటిగోపాల కృష్ణ భూమి, తూర్పు: అలపాటిగోపాల కృష్ణ భూమి, పడమర: సర్కార్ డొంక

ఐటం నం. 7 : శ్రీ మంచికలపూడి శ్రీనివాసరావు పేరిట గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, అమరావతి సబ్-జిల్లా, తాడికొండ మండలం, పాములపాడు గ్రామపంచాయతీ పాములపాడు గ్రామంలోని డోర్ నం: 203/బి2 (భాగం) కలిగి ఉన్న 2 ఎకరాల 95 సెంట్లు (1 ఎకరం 09 సెంట్లు + 1ఎకరం 86 సెంట్లు) భూమి మొత్తంగా. అమరావతి ఎస్ఆర్ఓ యొక్క తేదీ 28.02.2015 నాటి సేల్ డీడ్ నెం.1407/2015 లో మరింత విపులంగా వివరించబడింది.
1 ఎకరం 09 సెంట్ల భూమి సరిహద్దులు: ఉత్తరం: బత్తుల వెంకటవాసు భూమి, దక్షిణం: అలపాటి గోపాల కృష్ణ భూమి, తూర్పు: చల్లా శివ నాగి రెడ్డి భూమి, పడమర: మంచికలపూడి శ్రీనివాసరావు భూమి. **1 ఎకరం 86 సెంట్ల భూమి సరిహద్దులు:** ఉత్తరం: బత్తులవెంకటవాసు భూమి, దక్షిణం: మంచికలపూడి శ్రీనివాసరావు భూమి- 18 సెంట్లు, తూర్పు: శ్రీ మంచికలపూడి శ్రీనివాసరావు భూమి- 1 ఎకరం 09 సెంట్లు, పడమర: సర్కారు డొంక.

ఐటం నం. 8: శ్రీ మంచికలపూడిశ్రీనివాసరావు పేరిట గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, అమరావతి సబ్-జిల్లా, తాడికొండ మండలం, పాములపాడు గ్రామపంచాయతీ పాములపాడు గ్రామంలోని డోర్ నం: 182/ఎ(భాగం), 189(భాగం), 204/ఎ(భాగం) మరియు 203/బి2 (భాగం) కలిగిన 2 ఎకరాల 70 1/2 సెంట్లు (1 ఎకరం 55 1/2 సెంట్లు + 1 ఎకరం 15 సెంట్లు) మొత్తంగా. అమరావతి ఎస్ఆర్ఓ. నందు తేదీ 28.02.2015 నాటి సేల్ డీడ్ నెం.1405/2015 లో మరింత విపులంగా వివరించబడింది. **1 ఎకరం 55 1/2 సెంట్ల భూమి సరిహద్దులు:** ఉత్తరం: సువర్ణగంట వెంకటేశ్వరరావు ఆస్తి, దక్షిణం: చల్లా శివ నాగి రెడ్డి ఆస్తి, తూర్పు: అలపాటి గోపాల కృష్ణ భూమి, పశ్చిమం: షేక్‌ఖాసింబీ భూమి. **1 ఎకరం 15 సెంట్ల భూమి సరిహద్దులు:** ఉత్తరం: మంచికలపూడి శ్రీనివాసరావు ఆస్తి, దక్షిణం: మంచికలపూడి శ్రీనివాసరావు ఆస్తి, తూర్పు: బిక్కిహైమావతి భూమి, పశ్చిమం: సర్కార్‌డొంక.

ఐటెమ్ నం.9 : శ్రీ మంచికలపూడిశ్రీనివాసరావు పేరిట గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, అమరావతి సబ్-జిల్లా, తాడికొండ మండలం, పాములపాడు గ్రామపంచాయతీ పాములపాడు గ్రామంలోని డోర్ నం: 204/ఎ(భాగం, 203/బి2(భాగం) లోని 85 సెంట్ల భూమి మొత్తంగా. అమరావతి ఎస్ఆర్ఓ. నందు తేదీ 28.02.2015 నాటి సేల్ డీడ్ నెం.1406/2015 లో మరింత విపులంగా వివరించబడింది. **సరిహద్దులు:** ఉత్తరం: మంచికలపూడి శ్రీనివాసరావు ఆస్తి, దక్షిణం: షేక్‌బుపాకుల హవాబీ ఆస్తి, తూర్పు: బిక్కిహైమావతి భూమి, పడమర: సర్కారు డొంక.

ఐటెమ్ నం.10 : శ్రీ మంచికలపూడిశ్రీనివాసరావు పేరిట గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, అమరావతి సబ్-జిల్లా, తాడికొండ మండలం, పాములపాడు గ్రామపంచాయతీ పాములపాడు గ్రామంలోని డోర్ నం: 199లో ఉన్న 78 1/2 సెంట్ల భూమి మొత్తంగా. అమరావతి ఎస్ఆర్ఓ. యొక్క తేదీ 22.12.2014 నాటి సేల్ డీడ్ నెం. 4564/2014 లో మరింత విపులంగా వివరించబడింది మరియు **సరిహద్దులు:** ఉత్తరం: వడ్లమూడి పున్నారావు ఆస్తి, దక్షిణం: వడ్లమూడి పున్నారావు ఆస్తి, తూర్పు: సర్కార్ డొంక, పడమర: షేక్ జలీల్ సాహెబ్ ఆస్తి

ఐటెమ్ నం.11 : శ్రీ మంచికలపూడి శ్రీనివాసరావు పేరిట గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, అమరావతి సబ్-జిల్లా, తాడికొండ మండలం, పాములపాడు గ్రామపంచాయతీ పాములపాడు గ్రామంలోని డోర్ నం: 182-ఎ(భాగం)లో ఉన్న 88 సెంట్ల భూమి మొత్తంగా. అమరావతి ఎస్ఆర్ఓ యొక్క తేదీ 17.12.2014 నాటి సేల్ డీడ్ నెం. 4583/2014 లో మరింత విపులంగా వివరించబడింది మరియు **సరిహద్దులు:** ఉత్తరం: గుంటూరు వీరయ్య ఆస్తి, దక్షిణం: ఐందరు వీరయ్య ఆస్తి, తూర్పు: యద్దనపల్లి వెంకటరావు ఆస్తి, పడమర: షేక్‌ఫాతిమాబీ షేక్ మీరా షరీఫ్‌సాబ్, షేక్ మహబూబ్ సుభానికి చెందిన మిగిలిన ఆస్తి.

రిజర్వు ధర: రూ.4,59,00,000/-
(నాలుగు కోట్ల యాభై తొమ్మిది లక్షల రూపాయలు మాత్రమే)

ధరావత్తు సొమ్ము డిపాజిట్ (ఇఎండీ): రూ.45,90,000/-
(నలభై ఐదు లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే)

అమ్మకం జరిగే తేదీ మరియు ప్రదేశం: డిసెంబరు 12, 2023 మధ్యాహ్నం 12:00. ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచ్, డోర్ నం.4-1-1, వార్డ్ నం.3, గాయత్రి ప్లాజా, కొరిటెపాడు మెయిన్ రోడ్డు, హరిహర మహల్ పక్కన, చంద్రమౌళి నగర్ పి.ఓ, గుంటూరు, అరండల్‌పేట, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్:522007, మొబైల్ నం.: **09000289049, 08498980003, 09349724214, 09000297130**

విక్రయం యొక్క పూర్తి నియమ నిబంధనల కొరకు దయచేసి ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ వెబ్‌సైట్ అనగా..**www.southindianbank.com** నందు చూడవచ్చును.

తేదీ : 18-11-2023
ప్రదేశం : హైదరాబాద్

అధీకృత అధికారి
(చీఫ్ మేనేజర్)

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

మా భవనం మాకిప్పించండి..

విశాలాంధ్ర-సత్తెనపల్లి: పెన్షనర్ అసోసియేషన్ భవనంలో అద్దెకు తీసుకుని ఖాళీ చేయకుండా ఆక్ర మించాలని ప్రయతిస్తున్న అద్దె దారును వెంటనే ఖాళీ చేయించి భవనాన్ని తమకు స్వాధీనపరచా లని పెన్షనర్లు డిమాండ్ చేశారు. శనివారం వారి భవనం వద్ద దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ రోజుల్లో భవనం క్రింది భాగంలోని గదిని అద్దెకు ఇచ్చామన్నారు. గడువు తీరిన తరువాత కూడా ఖాళీ చేయకుండా వేలాది రూపాయలు అద్దె వచ్చే భవనానికి కేవలం ఐదు వందల రూపాయలు అద్దె చెల్లిస్తూ ఇబ్బందులకు గురిచేయడం సరైనది కాదని తెలి పారు. ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకొని తమ భవనాన్ని తమకు ఇప్పించమని కోరారు. దీక్ష చేస్తున్న పెన్షనర్లకు సీపీఐ, సీపీఎం నాయకులు సంఘీభావం తెలిపారు.

సహకార వారోత్సవాలు

విశాలాంధ్ర-నూజెండ్ల: ప్రాథమిక వ్యవసాయ సహ కార పరపతి సంఘం కార్యా లయంలో శనివారం సహ కార వారోత్సవాల్లో భాగంగా సొసైటీ చైర్ పర్సన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి అధ్యక్షతన వారోత్సవాల జెండా ఆవిష్కరించారు. సొసైటీ సీఈవో గంగినేని శ్రీనివాసరావు సహకార సభ్యులతో ప్రతిజ్ఞ చేయిం చారు. సొసైటీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ సహకార సంఘాల్లో రైతులకి సబ్సిడీ ఎరువులు, తక్కువ వడ్డీకి రుణాలు మంజూరు చేస్తారని, రైతులు ఉపయోగించుకొవాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి జడ్డా సుబ్బులు రామయ్య, ములకలూరు సర్పంచ్ కంచర్ల కోటేశ్వరమ్మ బాబు, అమర ఏడుకొండలు, వంగూరు హమయ్య, కావూరి రాము, గాదె నాగార్జున్ రెడ్డి, చిట్టి గురవారెడ్డి, కుందూరి హనుమ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో అభివృద్ధి కుంటుపడింది..

విశాలాంధ్ర-:శావల్యా పురం: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని మాజి ఎంపీపీ యరమాసు అనంతమ్మ కోటేశ్వరరావు అన్నారు. బాబూ షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం టీడీపీ నాయకులు కారుమంచి గ్రామంలో ఇంటింటికీ తిరిగి చంద్రబాబు విడుదల చేసిన మినీ మేనిఫేస్టోలోని ఆరు పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పూర్తిగా మోసపోయారన్నారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు వస్తేనే రాష్ట్ర బాగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ముప్పా గిరి ప్రసాద్, బూత్ కన్వీనర్లు, తెలుగు యువత సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

విశాలాంధ్ర-రొంపిచర్ల: సంతగుడిపాడు, రొంపి చర్ల గ్రామాలలో గల శాఖా గ్రంథాలయాలలో గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా ఐదవ రోజైన శనివారం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. సంతగుడిపాడు గ్రంథాలయం ఆధ్వర్యంలో గ్రామంలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యా ర్థులకు పరుగు పందెం, మ్యూజికల్ ఛైర్స్ వంటి పోటీలు నిర్వహించారు. అనం తరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రంథాలయాల వలన కలుగు ప్రయోజ నాలు వివరించారు. రొంపిచర్ల శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో గ్రామంలో విద్యార్థులకు బాల్ బాడ్మింటన్, మ్యూజికల్ ఛైర్స్ వంటి పోటీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించాలన్నారు. క్రీడల వలన మానసిక ఉల్లాసం కలుగు తుందన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖా గ్రంథాలయాధికార్లు కె.వెంకట్రావు, సుబ్బారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర-వినుకొండ: శాఖా గ్రంథాలయం ఆధ్వ ర్యంలో శనివారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు బాలుర ఉన్నత పాఠశాలలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా గ్రంథాలయ సంఘం అధ్యక్షులు గోపీచంద్, బాలుర ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ మేడం హవిలా, తెలుగు ఉపాధ్యాయులు దుంపేటి నాగరాజు, ఇంచార్జ్ గ్రంథాలయ అధికారి భూక్యా బద్రి నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంఘం అధ్యక్షులు గోపీచంద్ మాట్లాడుతూ గాంధీ గురించి ప్రశంసలు అలాగే వాటి మీద నిర్వహించే ఎగ్జామ్స్ గురించి కొన్ని ముఖ్యమైన విషయాలను విద్యార్థులకు తెలియజేశారు.

ద్విచక్ర వాహనం చోరీ

విశాలాంధ్ర-శావల్యాపురం: ఇంటి ముందు నిలిపి ఉంచిన ద్విచక్రవాహనం చోరీకి గురైన సంఘటన మండలంలోని చినకంచర్ల గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నాగులపాటి పేరయ్య తన హీరో హెూండా స్పెండర్ ద్విచక్రవాహనంను తాళం వేసి ఇంటి ముందు ఉంచాడు. శనివారం ఉదయం చూడగా ఇంటి ముందు ఉన్న ద్విచక్రవాహనం కనిపించకపోవడంతో ఇరుగు పొరుగు వారిని విచారించగి మేము చూడలేదని వారు తెలిపారు. దీంతో తన ద్విచక్ర వాహనం చోరీకి గురైనట్లు గుర్తించాడు. ఇదే విధంగా గ్రామానికి రెండు కిలోమీటర్లు దూరంలో ఉన్న పిచికలపాలెంలో కూడా ఇదే విధంగా ఇప్పటికే రెండు ద్విచక్రవాహనాలు చోరీకి గురైన్నాయి. ఇప్పటికేనా పోలీసు అధికారులు స్పందించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

చిలకలూరిపేట పురపాలక సంఘం

ROC.No : 370/Works/2022/E1 Date : 18.11.2023

E-Procurement Notice

I) 1. Number of Works : 49(Recall)
2. Estimate Contract Value : Rs. 33480275/-
3. Name of Work : Construction of Roads,Culverts & Drain and Arch in various places in Chilakaluripet Municipality under GGMP and General funds
4. Bid Document Download Start Date : 19.11.2023 11.00 AM
5. Bid Document Download End Date : 27.11.2023 4.00 PM
6. Bid Submission Closing date : 27.11.2023 4.30 PM
7. Name and Address of the Office : Sri.Ch.Govinda Rao, Commissioner, Chilakaluripet Municipality

Ph : 08647- 253994. 9849906585

For other details visit https:\tender.apeprocurement.gov.in

స్వచ్ఛ భారత్..... స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్..... స్వచ్ఛ చిలకలూరిపేట

Sd/- Ch.Govinda Rao, Commissioner
Chilakaluripet Municipality

30 గంటల దీక్ష జయప్రదం చేయండి: మారుతి

కృష్ణా జలాల పునః పంపిణీపై గెజిట్ నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్

విశాలాంధ్ర-నరసరావుపేట: కృష్ణా జలాల పునః పంపిణీ నోటిఫికేషన్ రద్దు చేయాలని, రాష్ట్రంలో కరువు ప్రాంతాలను ఆదుకోవాలని ఈ నెల 20, 21వ తేదీల్లో విజయ వాడలో జరిగే నిరసన దీక్ష లను జయప్రదం చేయాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ కోరారు. శనివారం నరసరావుపేటలోని సీపీఐ కార్యాల యంలో కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం రాష్ట్రానికి తీవ్రంగా అన్యాయం చేస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం కృష్ణా జలాల పునః పంపిణీపై విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ రద్దు చేయాలని మన రాష్ట్రం లోని కరువు ప్రాంతాలను ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వ ర్యంలో నవంబర్ 20, 21 వ తేదీలలో 30 గంటల పాటు దీక్షలకు సంబంధించిన గోడ ప్రతులను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ చేతకానితనం వల్ల రాష్ట్రం ఇప్పటికి అనేక విధా లుగా నష్టపోయిందన్నారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తును 519 మీటర్ల నుంచి 524 మీటర్లు ఎత్తుకి పెంచినందు వలన అదనంగా 130 టీఎంసీల కృష్ణానది జలాలు క్రిందికి రాకుండా ఆల్మట్టి రిజర్వాయర్ లోనే నిలిచిపోతాయి. అయినను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కనీసం ప్రశ్నించే పరిస్థితి లేదు. కర్ణాటక ప్రభుత్వం తుంగభద్రా ఉపనది అయిన ఎగువ భద్ర నది మీద 29.5 టీఎంసీల సామర్థ్యంతో అప్పర్ భద్ర ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తుందని, కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం దీనికి జాతీయ ప్రాజెక్టు హెూదా కల్పిం చడమే కాకుండా 5300 కోట్ల రూపాయల గ్రాంట్ విడుదల చేసి జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమలోని కేసీ కెనాల్, తుంగభద్రలో, హై లెవెల్ కెనాల్ క్రింద 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందదు. జగన్ ప్రభుత్వం చూస్తే నిమ్మకు నీరెత్తినట్టు ఉందన్నారు. ఎగువ రాష్ట్రమైన తెలంగాణ శ్రీశైలం రిజర్వాయర్ ఆధారంగా 155 టీఎంసీల సామర్థ్యం గల పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి, డిండి, వాటర్ గ్రిడ్ ఎత్తిపోతల పథకాలను నీటి కేటాయింపు లేకుండా, అనుమతులు లేకుండా శర వేగంగా నిర్మిస్తోంది. ఇవి పూర్తయితే కృష్ణానది మీద ఉన్న మన రాష్ట్ర ప్రాజెక్టులన్ని నిరుపయోగం అయిపోతాయని, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ నివేదిక అమలు అయితే రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందని గత ప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేయగా అనుమతులు రాకుండా స్టే లభించింది. ఆ స్టేని ఎత్తివేయమని మోడీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ వేయడం దారుణ మని, జగన్ మోడీకి మద్దతు ఇస్తున్నాడని వారు అన్నారు. వీటన్నింటికి పరాకాష్టగా గత మాసం 6వ తేదీన 2023 కృష్ణా జలాల పునః పంపిణీకి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు విధివిధానాలను నిర్ణయిస్తూ మోడీ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడం చాలా బాధాకరం అన్నారు. ఈ కారణాలవల్ల రాబోవు రోజులలో దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కు కృష్ణా నదికి సంబంధించి నికర జలాలు రావు, మిగులు జలాలు రావు, పర్యవసానంగా కడప. అన్నమయ్య, అనంతపురం, సత్యసాయి, చిత్తూరు, తిరుపతి, నంద్యాల, కర్నూలు, నెల్లూరు, ఉమ్మడి ప్రకాశం, గుంటూరు, కృష్ణ, పశ్చిమగోదావరి జిల్లాలలో 56 లక్షల ఎకరాల సాగు భూమి బీడు భూములుగా మారతాయని అన్నారు. కృష్ణా నదిపై రాష్ట్రంలో నిర్మించిన, నిర్మాణంలో ఉన్న కృష్ణా డెల్టా, నాగార్జునసాగర్, కుడి, ఎడమ కాలువలు, తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా, ఎస్సార్ బీసీ, వెలిగొండ, కేసీ కెనాల్, తుంగభద్రలో లెవెల్ కెనాల్, తుంగభద్ర హై లెవెల్ కెనాల్ మొత్తం 10 ప్రాజెక్టులు నిరుపయోగం అయిపోతాయన్నారు. వీటి ఫలి తంగా రాష్ట్రం ఎడారి కంటే దారుణంగా కాబోతుందని, తాగునీటికి కటకట ఏర్పడుతుందని భూగర్భ జలాలు గణనీయంగా పడిపోతా యని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి ఎద్దడి నివార ణకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి కృష్ణా జలాల పైన రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పోరాటం చేయ కపోతే చరిత్రహీనుడుగా మిగిలిపోతాడని వారు హెచ్చ రించారు. ఈ సమస్యల పైన ఈనెల 20, 21వ తేదీలలో రెండు రోజులపాటు 30 గంటల నిరసన దీక్ష విజయ వాడలో జరుగుతున్నదని ప్రతి ఒక్కరూ విజయవాడలో జరిగే దీక్షలకు హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, ఏఐటీయూసీ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, షేక్ చిన జాన్ సైదా, వెంకటేశ్వర్లు, ఏసోబు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

కరువు మండలంగా ప్రకటించాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర-రొంపిచర్ల: తహశీల్దారు కార్యాలయం ఎదుట శనివారం సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలంటూ ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు, కార్యకర్తలు సీపీఐ జిందాబాద్, కరువు మండలంగా ప్రకటించాలంటూ నినాదాలు చేశారు. ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రం లో సరైన వర్షాలు కురవక రైతులు పండించిన పంటలకు నీరులేక ఎండిపోతున్నాయని అన్నారు. రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తుందన్నారు. పల్నాడు జిల్లాలో అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి ఈ మండలం కూడా కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నాగార్జున సాగర్ కుడికాలువకు నీళు లేక లక్షలాది ఎకరాలు బీడు భూములుగా మారుతున్నా యని అన్నారు. రైతులు, కూలీలు పనుల్లేక వలస పోతున్నారని అన్నారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు సమస్యను తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు. కృష్ణా జలాలపైన కేంద్రం కుట్ర పూరితంగా ఇచ్చిన గెజిట్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 20,21 తేదీలలో విజయవాడలో జరిగే 30 గంటల దీక్ష కార్యక్రమంలో రైతులు, సిపిఐ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణరాజు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వలన నీరు లేక ఎండిపోతున్న పంటపొలాల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. పనుల్లేక వలసపోతున్న కూలీలకు ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని అన్నారు. ఈ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దారు జి.అంకారావు కు వినతి పత్రం అందజేశారు. తొలుత స్థానిక చెరువు కట్ట సెంటర్ నుండి తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి ఏరియా కార్యదర్శి షేక్ చిన్న జాన్ సైదా, సిపిఐ మండల కార్యదర్శి రొద్దా అంజిరెడ్డి, సిపిఐ మండల నాయకులు చిట్యాల శ్రీనివాసరెడ్డి, తానం మత్తయ్య, మోహన్, జమ్ముల వెంకటేశ్వర్లు, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

విశాలాంధ్ర-కారంపూడి: క్రీడలు ఆడటం వలన మానసికోల్లాసం కలుగు తుందని ఎంపీడీఓ జి.శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని గ్రామాల సచి వాలయ ఉద్యోగులు, మండల వ్యాయమ ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్సులతో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. 15 సంత్సరాలు నిండిన బాల బాలికలు ఆడుదాం ఆంధ్ర క్రీడలలో పాల్గొనవచ్చన్నారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కబడ్డీ, ఖో ఖో, క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ క్రీడలు ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఆటలు ఆడేందుకు ఆసక్తి ఉన్న జట్టు తమ పేర్లను గ్రామ, వార్డ్ సచివాలయాల నందు నమోదు చేయించుకోవాలన్నారు. గ్రామ స్థాయిలో డిసెంబరు 15 నుండి 20 తేదీ వరకు, మండల స్థాయి లో డిసెంబరు 21 నుండి జనవరి 4వ తేదీ వరకు, నియోజకవర్గ స్థాయిలో జనవరి 5 నుండి జనవరి 10వ తేదీ వరకు, జిల్లా స్థాయి లో జనవరి 11 నుండి జనవరి 21వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో జనవరి 22 నుండి 26వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి, మండల క్రీడా కో ఆర్డినేటర్ బి స్వర్ణరాజు, ఈవోపీఆర్డీ సత్య ప్రసాద్, ఎంఈవో-1 కె కాంతారావు, మండల సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు సిహెచ్ రత్తయ్య, మండల సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్సులు, ప్రభుత్వ, ప్రైవేటు వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది' విజయవంతం

విశాలాంధ్ర-అచ్చంపేట : మండల కేంద్రంలో తెలుగుదేశం, జనసేన పార్టీల అధినేతల నారా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు అచ్చంపేట మండల కేంద్రంలో గుంతల ఆంధ్రప్రదేశ్ దారేది అనే కార్యక్రమాన్ని మాదిపాడు రోడ్‌లోని భారత పెట్రోల్ బంకు నుండి అచ్చంపేట మెయిన్ రోడ్డు రావి చెట్టు మీదగా ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద నిరసన తెలియజేసి ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ బత్తుల శ్రీనివాసరావు, మండల పరిశీలకులు బత్తుల వెంకట్రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు పొన్నేకంటి రవి, వెనిగళ్ళ కోటయ్య, తాళ్లూరు సుబ్బారావు, షేక్ కాసుల ఎడ్లపల్లి బుచ్చిబాబు, రేపుడి థామస్ రాయుడు, సుబ్బారావు, నెల్లూరు వెంకటయ్య, యేసుపోగు నాగయ్య, నల్లబోతు హరిబాబు, కోట చంటి, నెల్లూరు శ్రీనివాసరావు, కొమ్మవారపు దిబ్బయ్య, సందెపోగు కిరణ్, సందెపోగు వెంకట్రావు, షేక్ సైదా, మేకల హనుమయ్య, చిలక లక్ష్మయ్య, జనసేన మండల పార్టీ అధ్యక్షులు మట్ట వీరభద్రరావు, దేశెట్టి అనంతరామయ్య, నీలం ప్రసాద్, మన్యం జనార్ధనరావు, పూల నాగరాజు, పసుపులేటి సురేష్, కందుల గణేష్, కంబాల రాంబాబు, వల్లెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం : రామచంద్రా రెడ్డి

విశాలాంధ్ర-మాచర్ల: రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ డాక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వ హించారు. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో అభివృద్ధి శూన్యం అన్నారు. సంక్షేమం పేరిట ప్రజాధనాన్ని ఆ పార్టీ వారికి దోచిపెడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఎమ్మెల్యేలను మంత్రులను నమ్మటం లేదని , కేవలం ఐ ప్యాక్ ను మాత్రమే నమ్ముకున్నాడ న్నారు. ప్రాజెక్టుల నిర్మాణం ప్రాంతీయ పార్టీలతో సాధ్యం కాదన్నారు. ప్రత్యేక హెూదాతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అన్నారు. ప్రజలు మార్పు కోసం ఎదురుచూస్తున్నారని, జరగబోయే 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. సమావేశంలో టౌన్ అధ్యక్షుడు షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కమీషన్ల కక్కుర్తితో పేదల సొంతింటి కల దూరం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: మంత్రి రజిని అడ్డగోలు అవినీతి, కమీషన్ల కక్కుర్తితో వేలాదిమంది పేదలకు సొంతింటికలే దూరమయ్యే దుస్థితి వచ్చిందన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. జగనన్నకాలనీల పేరిట చిలకలూరిపేటలోనే కోట్ల అవినీతి జరిగిందని, మంత్రి రజిని అందినకాడికి దండు కున్నారని ఆయన ఆరోపించారు. చిలకలూరిపేట మండలం పసుమర్రు, గుదేవారిపా లెంలో జగనన్న కాలనీలను జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేశ్‌తో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పరిశీలించారు. ప్లాట్లుగా కేటాయించిన చోట ముళ్ల చెట్లు పెరిగి అడవిలా మారడంతో అక్కడ తెదేపా, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్తిపాటి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. అలాంటిచోట ఎవరైనా ఇల్లు కట్టుకుని ఉండే ధైర్యం చేస్తారా? అని ప్రశ్నించారు. పసుమర్రు, గుదేవారిపాలెంలో పేద లకు ఇళ్ల స్థలాలిచ్చి మూడేళ్లు దాటినా కాలనీల అభివృద్ధి ఏదని ధ్వజమెత్తారు. 5,500 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చినవాళ్లు.. వారందరికీ ఇల్లు ఎందుకు పూర్తి చేసి ఇవ్వలేకపోయా రని ప్రశ్నించారు. స్థలాల సేకరణలో కేవలం కమీషన్ల కక్కుర్తితో ప్రజాధనాన్ని పెద్దఎత్తున దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. చిలకలూరిపేటలో ఇప్పటికే నిర్మాణం పూర్తయిన 4,500 ఇళ్లను ఎందుకు ఇవ్వట్లేదని ప్రశ్నించారు. ఇళ్లను అప్పగించక పోవడంతో అద్దెలు, వడ్డీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు.

నల్లపాటి ట్రస్ట్ జాబ్ మేళా విజయవంతం

విశాలాంధ్ర-నరసరావుపేట: నల్లపాటి భరోసా పేరుతో నల్లపాటి ట్రస్ట్ వ్యవస్థా పకులు నల్లపాటి రామచంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రెండు రోజుల జాబ్ మేళా కార్యక్రమం రెండవ రోజు కూడా శనివారం విజయవం తంగా పూర్తిచేసుకుంది. నల్లపాటి భరోసా పూర్తి స్థాయిలో నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకున్నారు. ఈ జాబ్ మేళా నందు ప్రముఖ కంపెనీలు పాల్గొని కంపెనీ ప్రతినిధులు ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 1600కి పైగా నిరుద్యోగ యువతీ, యువకులు ఇంటర్వ్యూ కొరకు పేర్లు నమోదు చేసుకున్నారు. అందులో 700 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలో పాల్గొనడం జరిగింది. 200 మంది అభ్యర్థులను వారి వారి సమర్థతలు, అర్హతలు బట్టి కంపెనీ ప్రతినిధులు ముందస్తు జాబితా రూపొందించుకున్నారు. ఈ క్రమంలో కంపెనీ ప్రతినిధులు నిర్ణయించుకున్న అభ్యర్థులను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. ఇదే క్రమంలో యువత భవిష్యత్తు కై నల్లపాటి భరోసా పేరున నల్లపాటి ట్రస్ట్ ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమానికి విచ్చేసిన కంపెనీ ప్రతినిధులను నల్లపాటి రామచంద్ర ప్రసాద్ సన్మానించి కృతజ్ఞతలు తెలియజేసారు.

ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ మహంతి చెప్పారు. ఏఎంజీ హైస్కూల్ ప్రాంగణంలో గత ఐదు రోజులుగా ఉమ్మడి గుంటూరు జిల్లా నెట్ బాల్ జట్ల శిక్షణా కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఏఎంజీ ప్రాంగణంలో ఉమ్మడి గుంటూరు జిల్లా నెట్బాల్ అండర్-14 బాలికలు. అండర్-19 బాలబాలికల జట్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ జట్లు సభ్యులు రాష్ట్ర స్థాయి పోటీలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఎంజీ సంస్థ సీఏవో మాసిలామణి, స్కూల్ హెచ్ఎం కృపాదానం, వ్యాయమ ఉపాధ్యాయులు రాజు, రాజేష్, కోచ్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-దుర్గి : శాఖా గ్రంథాలయంలో శనివారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో క్విజ్ పోటీలు నిర్వహించారు. జూనియర్స్ విభాగంలో ఏపి.మోడల్ స్కూల్ ప్రథమ, సీక్రెట్ హార్ట్ పబ్లిక్ స్కూల్ ద్వితీయ, జడ్పీ హెచ్ ఎస్ దుర్గి తృతీయ స్థానాల్లో టీమ్ గెలుపొందారు. షేక్ అబ్బాస్ మాస్టర్, యర్రం కొండలు మాస్టర్ ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఆదివారం మహిళా దినోత్సవం సంద ర్భంగా బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తారని గ్రంథాలయ అధికారి పి.వేణుగోపి తెలిపారు.

టీడీపీ-జనసేన విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర-మాచర్ల: రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా టీడీపీ జనసేన నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు నడవాలని టీడీపీ నియోజకవర్గం ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన టీడీపీ జనసేన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సోషల్ మీడియా సహాయంతో టీడీపీ జనసేన పార్టీల మధ్య విభేదాలు సృష్టించేందుకు అధికార పార్టీ ప్రయత్నిస్తుందని అప్రమత్తంగా ఉండాలన్నారు. జరుగుతున్న కొత్త ఓట్లు మార్పులు చేర్పుల పట్ల ప్రతి కార్యకర్త ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. సీఎం జగన్ పాలనలో సామాజిక న్యాయం కరువైందని, మద్య నిషేధాన్ని దశలవారీగా అమలు చేస్తామంటూ, మద్యం అమ్మకాలపై రుణాలు తీసుకోవడం, ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీల కార్పొరేషన్లు నిర్వీర్యం చేసి, నిధులను పక్కదారి పట్టించటం వంటి మరెన్నో అమలు కాని హామీలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఇక ఎన్నికలు దగ్గర పడ్డాయని విజయం సాధించే దిశలో ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలని బ్రహ్మారెడ్డి కోరారు. సమావేశంలో జనసేన పార్టీ నాయకులు పులిహరి, భూసా రామాంజనేయులు, టిడిపి టౌన్ అధ్యక్షులు కొమెరా దుర్గారావు, సాతులూరి కుమార్, పఠాన్ బాబు ఖాన్, వజ్రం నాయక్, బండారు కృష్ణవేణి, నేరేటి వీరాస్వామి, గుండాల శ్రీనివాసరావు, మాచర్ల వాసు, బూస రామాంజనేయులు, నక్షత్రపు ప్రసాదు, షేక్ మదీన్, కొమెర బాలకృష్ణ, వినోద్,గుండెబోయిన సాంబశివరావు ఇతరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే భవిష్యత్‌కు గ్యారెంటీ : జీవీ

విశాలాంధ్ర-ఈపూరు: టీడీపీతోనే రాష్ట్ర ప్రజల భవిష్యతుకు గ్యారెంటీ ఉంటుందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని బొమ్మరాజు పల్లి తండా ఎర్రగుంట తండా నల్లగొండ తండాల్లో భవిష్యతుకు గ్యారెంటీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవి మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డ నిధి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి తల్లికి ఏడాదికి రూ.15వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలుజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుస్తక పఠనం సమాజానికి మార్గనిర్దేశనం

విశాలాంధ్ర-ఈపూరు: పుస్తక పఠన ప్రభావంతోనే ఎందరో మహా నుభావులు సమాజానికి మార్గనిర్దేశనం చేశారని ఈపూరు ఎస్సై మహమ్మద్ ఫిరోజ్ అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు గ్రంథాలయం నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 5వ రోజైన శనివారం గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఈపూరు ఎస్సై మహమ్మద్ ఫిరోజ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగంతో విలువైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు మీ గ్రామాల్లో తోటివారికి వివరించాలని, విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి బాగా చదువుకోవాలని, ఉత్తమ పౌరులుగా గుర్తింపు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జి శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు , గ్రామస్తులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు అండగా..

విశాలాంధ్ర-బొల్లాపల్లి: వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలం గుట్లపల్లి గ్రామంలోని యస్.సి కాలనిలో శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదం సంభవించి పూరిళ్ళు పూర్తిగా దగ్ధం అయ్యి ఓ కుటుం బం కట్టుబట్టలతో మిగిలారు. అగ్ని ప్రమాదం జరిగిన సంగతి తెలు సుకున్న "బీ దఛేంజ్ స్వచ్ఛంధ సేవా సంస్థ" నిర్వాహకులు హుటా హుటిన ఆ గ్రామాన్ని సందర్శించి బాధితులకు అండగా నిలిచి ఆప ద్బాంధవులు అయ్యారు. బాధితులు దోరడ్ల చిన్నయ్య దంపతులకు శనివారం బీ ద చేంజ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వంటసా మగ్రి, బట్టలు, కూరగాయలు, నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది. సంస్థ ప్రతినిధులు పాపసాని సురేష్, చిన్నకొండ మల్లికార్జునరెడ్డి, సన్నపనేని వెంకట్రావు చౌదరి, చుండూరు హేమంత్, తమ్మినేని బ్రహ్మారెడ్డి, దొరడ్ల రవి, గ్రామ సర్పంచ్ పాల్గొన్నారు.

పేదలకు అన్నప్రసాద వితరణ

విశాలాంధ్ర-సత్తెనపల్లి : భారత మాత అన్నప్రసాద పథకంలో త్రిపురమల్లు బ్రహ్మం పేదలకు భోజన ప్యాకెట్లను, నిరుపేదలకు, వృద్ధులకు యాచకులకు పంపిణీ చేశారు. శనివారం పట్టణంలోని గీతా మందిరం వద్ద జరిగిన కార్యక్రమంలో నియోజక వర్గ పరిధిలో అనేక దాన ధర్మాలు చేసిన మహానుభావుడు కీర్తిశేషులు త్రిపురమల్లు బుల్లి కోటయ్య ధర్మపత్ని సీతారావమ్మ పుణ్య తిథి సందర్భంగా భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనాటి దాతలకు వారి కుటుంబ సభ్యులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కుంచనపల్లి శ్రీనివాసరావు, గీతా మందిరం కమిటీ వారు పాల్గొన్నారు.

రీ సర్వే పనుల పరిశీలన

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సత్తెనపల్లి తహశీల్దార్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్, శ్యామ్ ప్రసాద్ మండలంలో జరగుచున్న రీ-సర్వే గ్రామాల నందు రీ-సర్వే ఏ విధముగా చేయిచున్నారో పరిశీలించినారు. పనులను త్వరితగతిని పూర్తి చేసుకావాలన్నారు. తదుపరి 98-సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నందు '0' డోర్ నంబర్‌ల క్లెయిమ్స్, 10 కన్నా ఎక్కువ ఒటర్లు గల డోర్ నంబర్ లుపై, పెండింగ్ క్లెయిమ్స్, ఒటర్ల జాబితా ప్యూరిఫికేషన్, అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి రాజ కుమారి, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయ సిబ్బంది, తహశీల్దార్ నగేష్, కార్యాలయ సిబ్బంది, సంబంధిత గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్స్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచిపై దాడి

విశాలాంధ్ర-శావల్యాపురం: మాజీ సర్పంచిపై గుర్తు తెలియని వ్యక్తులు కర్రతో దాడి చేసి గాయపర్చిన ఘటన మండలంలోని పిచికలపాలెం గ్రామంలో ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచి గాలి నాగేశ్వరరావు శుక్రవారం సాయంత్రం తన పొలం లో వేసిన పైరు చూసేందుకు వెళ్ళాడు, ఆదే సమయంలో గుర్తు తెలియని ఇద్దరు యువకులు ద్విచక్రవాహనంపై అక్కడకు వెచ్చి తమ గేదెలు తప్పించుకుని పోయాయని, ఇటు వైపు ఏమయినా వచ్చాయా అని మాజీ సర్పంచిని అడిగారు. ఆయన ఇటువైపు గేదెలు రాలేదని తెలిపాడు. వెంటనే వారు తమ చేతుల్లో ఉన్న కర్రతో ఆయన ముఖంపై బలంగా కొట్టారు. దీంతో నాగేశ్వరరావు కింద పడిపోయాడు, వచ్చిన వ్యక్తులు నగదు కోసమని గుర్తించిన మాజీ సర్పంచి వెంటనే తన వద్ద రూ.600 నగదు, చరవాణీ తప్ప ఏమి లేవని వారికి చెప్పడంతో వారు అవి తీసుకుని వెళ్ళారు. ఆయన ద్విచక్రవాహనం తాళంను పక్కనే ఉన్న ముళ్లపొదలలోకి పారేశారు. కొద్దిసేపటి తరువాత తేరుకున్న ఆయన తాళం వెతుకులాడి, ద్విచక్రవాహనంపై రక్తం కారుతూ వినుకొండలోని ఇంటికి వెళ్లాడు తరువాత కుటుంబసభ్యులు ప్రైవేటు వైద్యశాలకు తీసుకుని వెళ్లగా కుడి కన్నుపై భాగాన 5 కుట్లు వేశారు. దీనిపై శావల్యాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రే సర్వే పనులు పరిశీలన

విశాలాంధ్ర-సత్తెనపల్లి: తహశీల్దార్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ మండలంలో జరగుచున్న రీ-సర్వే గ్రామాల నందు రీ-సర్వే ఏ విధముగా చేయిచున్నారో పరిశీలించినారు. పను లను త్వరితగతిన పూర్తి చేసుకావాలన్నారు. తదుపరి 98-సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నందు "0" డోర్ నంబర్ ల క్లెయిమ్స్, 10 కన్నా ఎక్కువ ఒటర్లు గల డోర్ నంబర్ లు పై, పెండింగ్ క్లెయిమ్స్, ఒటర్ల జాబితా ప్యూరిఫికేషన్, అంశాలపై చర్చించారు. రెవిన్యూ డివిజనల్ అధికారి రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి గురజాల వారి కోరు
E.P. 12 / 2021 in O.S. No. 251 / 2017

బిట్వీన్ :
చీతిరాల వెంకటేశ్వర్లు. .... డి.హెచ్.ఆర్
వర్సెస్
చీతిరాల వేణుగోపాలరావు. .... జె.డి.ఆర్

To,
చీతిరాల వేణుగోపాలరావు,తండ్రి.కృష్ణమూర్తి, హిందూ, 60 సంవత్సరములు, వ్యాపారం, ఓల్డ్ టౌన్, సోమిరెడ్డి గారి బజారు, 4వ వార్డు, మాచర్ల టౌన్ మరియు మండలం, పల్నాడు జిల్లా.

పై నంబరు అమలు పిటిషన్ లో శ్రీ కోర్టు వారు మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టు వారు వాయిదాను ది.15.12.2023కు నీ యొక్క హాజరు నిమిత్తం వేసినారు. కావున పై తేదీన పై కోర్టులో ఉ॥గం॥10:30ని॥లకు హాజరై నీకు గల ఆక్షేపణ లను తెలుపుకొనగలరు. లేనియెడల అమలు పిటిషన్‌ను నీపరోక్షంగా తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

వాయిదా తేది :15-12-2023, గురజాల.

జిల్లా నాగేశ్వర రావు, బి.కాం., బి.ఎల్.,
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది, మాచర్ల. సెల్:9440450973

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P. No. 50 / 2023

బిట్వీన్ :
మారెబోయిన వెంకటేశ్వర్లు ...పిటీషనర్
వర్సెస్

1) ఏటి సత్యనారాయణ
2) ఏటి లక్ష్మీనారాయణ
3) మర్రిబోయిన పేరయ్య
4) బత్తుల రాంబాబు
5) యాగంటి సుబ్బమ్మ
6) మర్రిబోయిన శేషయ్య
7) మర్రిబోయిన నరసయ్య
8) మర్రిబోయిన సీతమ్మ
9) మర్రిబోయిన ఓబులమ్మ
10) రాచకుంట ఓబులమ్మ
11) మారెబోయిన సుబ్బారావు
12) తాటి మంగమ్మ
13) మర్రిబోయిన నాగరాజు
14) మర్రిబోయిన నాగేశ్వరరావు
15) రాచకుంట గోవర్ధన్
16) వీరమళ్ళ బ్రహ్మయ్య
17) మర్రిబోయిన వెంకటేశ్వర్లు
18) తాటి మరియమ్మ
19) రాచకుంట బంగారయ్య
20) రాచకుంట సామ్రాజ్యం
21) మారెబోయిన అంజయ్య
22) ది. అఫీషియల్ రిసీవర్ గుంటూరు. ..రెస్పాండెంట్లు

పై నెంబరు ఐ.పి. పిటీషన్‌లో శ్రీ కోర్టువారు రెస్పాండెంట్స్‌కు నోటీసులు ఆర్డరువేసి వున్నారు. సదరు వాయిదా ది.12-12-2023 అయివున్నది. సదరు వాయిదారోజు ఉ॥గం॥10-30ని॥ లకు స్వయంగా కానీ లేక లాయర్ గారి ద్వారా గాని కోర్టు లో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసివున్నది. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

పి. చిన్నమస్తాన్,
పిటీషనర్ తరపు న్యాయవాది, మాచర్ల.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

మహిళల స్వావలంబనకు కుట్టు శిక్షణ

విశాలాంధ్ర-పర్చూరు: మహిళల స్వావలంబనకు కుట్టు శిక్షణ దోహదపడుతుందని తహశీల్దార్ సంధ్యశ్రీ తెలిపారు. స్థానిక రోటరీ భవన్‌లో శనివారం రోటరీ క్లబ్ నిర్వహణలో, తానా ఫౌండేషన్ వారి సహకారంతో ట్రైనర్ దగ్గుబాటి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ శిక్షణలో నైపుణ్యాభివృద్ధిని సాధించి ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ఆకాంక్షించారు. రోటరీ వృత్తి సేవా డైరెక్టర్ రావి సత్యనారాయణ మాట్లాడుతూ శిక్షణ 90 రోజులు ఉంటుందని, కుట్టు మెటీరియల్‌ను ఉచితంగా అందిస్తామని, ఏకాగ్రతతో శిక్షణ పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు నాగభైరు శ్రీనివాసరావు, పంబి సదానందరెడ్డి, ప్రతినిధులు కోటా శ్రీనివాసరావు, గడ్డిపాటి శ్రీనివాసరావు, పాటోలు ఉదయభాస్కర్, మున్నంగి వెంకటసుబ్బయ్య, పోలిశెట్టి చంద్రం, రాజగోపాలరెడ్డి, నాగుబడి సుబ్బారావు, శిక్షణ మహిళలు ఉన్నారు.

సృజనాత్మకతకు పోటీలు దోహదం

విశాలాంధ్ర-పర్చూరు: విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతకు పోటీలు దోహదపడతాయని బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.అవని తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం విద్యార్థినీలకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. విజేతలకు ముగింపు వేడుకలు జరిగే 20వ తేదిన బహుమతులు అందిస్తామని గ్రంథపాలకుడు గుడిపాటి శ్రీనివాసరావు తెలిపారు.

వైద్య సిబ్బందిపై ఫిర్యాదు

విశాలాంధ్ర-అద్దంకి; సామాజిక ఆరోగ్య కేంద్రంలో గత నెల 30న పట్టణానికి చెందిన శీలం మెర్సీ రాణి మొదటి కాన్పుకు రాగా ఆసుపత్రిలో సరైన అవగాహన లేని నర్సులు కాన్పు చేయడం వలన ఆమె మరణించింది. డ్యూటీ డాక్టర్ వాహిలా చౌదరి ఆసుపత్రిలో లేకుండా సరైన అవగాహన లేని నర్సులు కాన్పుచేయడం వలన మరణించిందని ఆమె మరణానికి కారకులైన డా,వాహిలా చౌదరిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించడానికి తగిన దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తూ మృతురాలు తండ్రి శీలం చంద్రశేఖర్, పెదనాన్న రవికుమార్ శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్ఓ రమేష్‌బాబుకు ఫిర్యాదు చేశారు.

వివాహ వేడుకలో కృష్ణచైతన్య

విశాలాంధ్ర-అద్దంకి ; స్థానిక గౌర్లమెట్టలో శనివారం జరిగిన జెట్టిబోయిన వెంకటసుబ్బారావు కుమార్తె వెంకట అశ్మిత వివాహ మహోత్సవానికి శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి హాజరై నూతన వధువు అశ్మితను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కాకాని రాధాకృష్ణమూర్తి, సందిరెడ్డి రమేష్, జంపు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతగా పనిచేయాలి

విశాలాంధ్ర - వేమూరు : మండలంలో పనిచేస్తున్న అధికారులు బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజ లకు సేవలు అందించా లని మండల పరిషత్ అధ్యక్షులు యల్లమాటి మోహనరావు తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం రోశయ్య మీటింగ్ హాల్లో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు.మండల పరిషత్ అభివృద్ధి నిధుల ద్వారా జరిగే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.జగనన్న కాలనీల్లో వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు.ఈ సందర్భంగా అధికారులు ఆయా శాఖల పనితీరును సమావేశంలో వివరించారు. సమావేశంలో ఇన్చార్జ్ ఎంపీడీవో అనురాధ,ఉపాధ్యక్షులు షేక్ బాజీ,ఎంపీటీసీ సభ్యులు,సర్పంచులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో రహదారులు అధ్వానం

విశాలాంధ్ర - యద్దన పూడి : వైసీపీ పాల నలో అంతర్గత రహదారులు అద్వానంగా తయారైనాయని టిడిపి,జనసేన నాయకులు అన్నారు. మండలంలో పలు గ్రామాల రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో యనమదల,యద్దనపూడి,జాగర్లమూడి గ్రామాల పరిస్థితి అద్వానంగా ఉందని, అనంతవరం,సురవారిపల్లే రహదారి, ఇంజనం పాడు పూనూరు, రహదారి, యద్దనపూడి తనుబోద్దువారిపాలెం రహదారులు పరిస్థితి మరి దయనీయంగా ఉన్నాయని వైసిపి పాలనలో రహదారులుకు కనీస మరమ్మతులు కూడా చేపట్టటం లేదన్నారు. అధికారులు పరిస్థితిని ఒక్కసారి పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రంగయ్య చౌదరి,కనపర్తి నాగేశ్వర రావు, రాయపాటి సీతయ్య,గుదే తారక రామారావు,కే.వంశీకృష్ణ,కోయ సతీష్, వజ్జా సుబ్బరామయ్య, జనసేన మండల అధ్యక్షులు జి.అయ్యప్ప, సూరిశెట్టి శ్రీనివాసరావు,షేక్ బాజీ రాయుడు,సింగ్ చంద్రశేఖరరావు,అహ్మద్,సుభాని తదితర నాయకులు పాల్గొన్నారు.

నేడు తిరుమలకు మూడోసారి మార్టూరు కూరగాయలు

విశాలాంధ్ర -మార్టూరు : కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో ప్రతిరోజు లక్ష మందికి పైగా అన్నదానం జరుగుతోంది. గతంలో రెండుసార్లు మార్టూరు నుండి కూరగాయలు పంపామని విఘ్నేశ్వర కూరగాయల వర్తక సంఘం వారు తెలిపారు. అన్నదానంలో కూరగాయలను అందజేయడానికి మార్టూరు భక్తులు మరోసారి అనుమతి కోరగా టిటిడి వారు ఆదివారంకి అనుమతి ఇచ్చామన్నారు. దీనికోసం స్వామివారి ప్రత్యేక వాహనం ఆదివారం ఉదయం మార్టూరు చేరుకుంటుందన్నారు. ఈవాహనం ద్వారా కూరగాయలు పంపాల్సి ఉందన్నారు.19న ఉదయం 9గంటలకు స్వామి వారి వాహనం కూరగాయల లోడుతో మార్టూరులోని ప్రధాన సెంటర్లోని పెదకానా వద్దకు చేరుకుం టుందన్నారు. ఈ వాహనంనకు మార్టూరులో ఒక ఆధ్యాత్మిక సంబరంగా నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. స్వామివారి వాహనం వద్ద వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తార న్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి లడ్డు ప్రసాదం అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు తరలిరావాలని కోరారు.

నిరసన దీక్ష జయప్రదం చేయండి : సింగరకొండ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రాష్ట్రంలో ఎక్కువ శాతం ప్రజలు ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని బాపట్ల జిల్లా సీపీఐ ప్రధాన కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నారు. ఈనెల 20,21 తేదీలలో విజయవాడలో నిర్వహించ తలపెట్టిన 30 గంటల నిరసన దీక్ష కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను స్థానిక వ్యవసాయ కూలీలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాల పంపిణీలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరించడం విచారకరమన్నారు. బచావత్ కమిటీ సిఫార్సుల మేరకు మనకు అందాల్సిన నీటిని అందకుండా ఎగువ రాష్ట్రాలవారి ప్రాజెక్టుల ఎత్తులను పెంచుకుంటూ ఉన్నాయన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గజిట్ నోటిఫికేషన్ రద్దుచేసి మన రాష్ట్రానికి రావాల్సిన న్యాయబద్ధమైన నీటిని విడుదల చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 440 కరువు మండలాలు ఉంటే ప్రభుత్వ పెద్దలు 110 మండలాల్లోనే కరువు ఉందని ప్రకటించడం దారుణమ న్నారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే వ్యవసాయ రంగాన్ని నమ్ముకున్న లక్షలాది మంది రైతులు,రైతు కూలీలు అన్యాయమైపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణ జలాలపై ఆధారపడిన యావత్ రాష్ట్రం ఎడారిగా మారిపోయే ప్రమాదం ఉందన్నారు. దీనిపై సీపీఐ ఆధ్వర్యంలో 30 గంటల నిరసన దీక్ష చేపట్టనున్నారన్నారు. రాష్ట్రంలోని రైతులు, రైతు కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్, స్థానిక రైతులు ఏడుకొండల రెడ్డి, శ్రీనివాసరావు రవీంద్ర బాబు, సాంబయ్య, మంత్రయ్య పాల్గొన్నారు.

గ్రంథాలయాలతోనే విజ్ఞానం

విశాలాంధ్ర - రేపల్లె : విద్యార్థులు అనునిత్యం గ్రంథాలయాలను వినియోగించుకుంటూ తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని స్థానిక బి.ఆర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జునరావు పిలుపునిచ్చారు. స్థానిక మోటూరి రామారావు శాఖా గ్రంథాలయంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకుని శనివారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో పాఠశాలకు చెందిన 36 మంది విద్యార్థులు పాల్గొని తమదైన శైలిలో చిత్రాలను తీర్చిదిద్దారు.అనంతరం మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయంలో సభ్యులుగా చేరి పుస్తకాలను నిత్యం చదువుకోవడం ద్వారా అనేక విజ్ఞానమైన విషయాలను తెలుసుకోవడంతో పాటు తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవచ్చున్నారు. ఈ కార్యక్రంలో ఖలీలుల్లా,నాగరాజు,గ్రంథాలయ అధికారి సుభాష్ చంద్రబోస్, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి పడిపూజలో కాటూరి దంపతులు

విశాలాంధ్ర - రేపల్లె : అయ్యప్ప స్వామి చల్లని దీవెనలు నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని పట్టణ ప్రముఖులు బిసి నాయకులు కాటూరి శివనాగు బాబు అన్నారు.నగరం మండలం సిరిపూడిలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం నిర్వహించిన అయ్యప్ప స్వాముల పడి పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ మేరకు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాటూరి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా అయ్యప్ప స్వాముల మధ్య జరిగింది.ఈ సందర్భంగా కాటూరి శివ నాగబాబు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు స్వామివారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఎల్లవేళలా వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నారు.అనంతరం 2000 మంది అయ్యప్ప స్వాములకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేద పండితులు అయ్యప్ప స్వాములు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు మ్యూజికల్, సింగింగ్ పోటీలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం నిజాంపట్నం శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు మ్యూజికల్, సింగింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి ఎన్.విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచంలోని ఎన్నో గొప్ప విషయాలను తెలుసుకునేందుకు,నేర్చుకునేందుకు పుస్తక పఠనంకై గ్రంథాలయాలు ఎంతో దోహద పడుతాయని చెప్పారు.ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదివినప్పుడే విజ్ఞానం పెంపొందుతుందని పేర్కొన్నారు.గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించే కార్యక్రమాలలో విద్యార్థులు,యువత, పాఠకులు పాల్గొనాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో శాఖ గ్రంథాలయ కమిటీ మెంబర్స్ కొల్లిపర శ్రీనివాసరావు,షేక్ తాజుద్దీన్, ఆక్సుర్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ బడుగు ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జనసేన, టీడీపీ ఆధ్వర్యంలో 'భవిష్యత్‌కు గ్యారంటీ'

విశాలాంధ్ర - బాపట్ల : బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని తెదేపా ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని 6వ వార్డ్‌లో జనసైనికులు, టిడిపి నాయకులతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ పేదవాడు రాష్ట్రంలో ఉండడానికి ఎన్నో కష్టాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దేశం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తున్న, ఇంకా మన రాష్ట్రంలో కట్టెల పొయ్యిలు మీదే వండుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.గ్యాస్ సిలిండర్ కొనాలి అంటే పేదవాడి వెన్నువోనికే పరిస్థితి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. జనసేన పార్టీ కోఆర్డినేటర్ నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ ఓట్ల కోసం రాష్ట్రంలో ఉన్న పార్టీలన్నీ మేనిఫెస్టోలు తయారు చేస్తుంటే,వాటన్నిటికీ భిన్నంగా ప్రజల కోసం,యువత కోసం, పేద బలహీన వర్గాల కోసం,ప్రజా సేయసు దృష్టిలో పెట్టుకొని తయారుచేసిన మేనిఫెస్టో మన తెలుగుదేశం,జనసేన ఉమ్మడి మేనిఫెస్టో అన్నారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు జి.తులసి కుమారి,కె.సాయిబాబు, ఆంజనేష్,శ్రీకృష్ణ, ఏసుబాబు,మాధురి, ఆదిశేషు, రాజేష్,రాంబాబు,సుజిత్, మోహన్, తెదేపా నాయకులు గొల్లపల శ్రీనివాసరావు,ముక్కామల సాంబశివరావు,ఇనగంటి గాంధీ,యలవల వెంకటేశ్వర్లు వడ్లమూడి వెంకటేశ్వరరావు,పరిశా రమేష్ గౌడ్, బొడ్డు గోవిందు,ఉప్పాల శ్రీనివాసరావు, భావన్నారాయణ,ఫరీద్ మస్తాన్,తాతా చిన్నబాబు, రాంబాబు,మస్తాన్ వలీ,షాలెం రాజు,పల్లం సరోజిని, హైమావతి,కూచిపూడి ఝాన్సీరాణి,వేమవరపు సుజాత,రాణీ,దగ్గుమల్లి రాణీ,నవనీతం,శ్రీదేవి, సాయి లక్ష్మి, మస్తాన్ బీ,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలు చిదిమేస్తున్న బాల్య వివాహాలు

విశాలాంధ్ర - చీరాల : విద్యార్థుల జీవితాలను బాల్యవివాహాలు చిదిమేస్తున్నాయని, బాల కార్మిక వ్యవస్థ బాలల జీవితాలను నాశనం చేస్తాయని డి.బి.ఆర్.సి రీజనల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అన్నారు.దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఈపూరు పాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాల్యం ఆటపాటలతో చదువులతో ఆనందంగా సాగాలని, భారత రాజ్యాంగం బాలలకు 54 హక్కులను కల్పించడం జరిగిందన్నారు. రాజ్యాంగం ద్వారా జీవించే హక్కు,రక్షణ పొందే హక్కు, భాగస్వామ్య హక్కు,ఎదిగే హక్కులను రాజ్యాంగం కల్పించిందని,ఎన్ని చట్టాలు ఉన్నా సమాజంలో ప్రజలలో అవగాహన రాహిత్యం వలన నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.గ్రామ సచివాలయల మహిళ సంరక్షణ అధికారులు స్రవంతి, రజిత,దివ్య దీపికలు మాట్లాడుతూ ఆడపిల్లల హక్కులకు ఉల్లంఘన జరిగితే 100,1098లకు కానీ దిశా యాప్ ద్వారా ఎస్ఓఎస్ కాల్ చేసి రక్షణ పొందాలన్నారు. ప్రతి విద్యార్థిని గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌లపై అవగాహన కలిగి ఉండాలన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు జి.ఎస్ వరలక్ష్మి, ధనుంజయరావులు మాట్లాడుతూ ప్రతి బాలిక మలాల,సావిత్రిబాయి పూలే,కల్పనా చావ్లా వంటి వారిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురా లు హనోరా, ఎస్.పద్మజ, ఉపాధ్యాయులు ఎం.ఝాన్సీరాణి,కె.శ్రీలక్ష్మి, సి.హెచ్.ఆర్ కుమారి, డిబిఆర్సి ఏరియా కో-ఆర్డినేటర్ విభగవాన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

కందిపప్పు, ఉల్లిపాయలు సబ్సిడీపై అందించాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగి సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోయిన ప్రస్తుత తరుణంలో రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం చొరవ తీసుకుని సామాన్యులకు అందుబాటు ధరల్లో నిత్యావసర సరుకులు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ భాజపా శ్రేణులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా అరవపల్లి కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై. ఎస్ జగన్ మోహన్ రెడ్డి రూ.3000 కోట్ల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి ధరలు పెరుగుదలను అరికడతామన్నారని గుర్తుచేశారు. ధరలను కట్టడి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఎస్.సి మోర్చ ఆధ్వర్యంలో శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తిని కలసి కేంద్రం ఎస్సీలకు అందిస్తున్న 27 పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా నిలిపి వేయడం వలన తీవ్ర అన్యాయం జరుగుతుందని వచ్చే సమావేశాలలో ఈ విషయమై శాసనసభ సమావేశాల్లో ప్రస్తావించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో మేడికొండ భరణీరావు, కాకర్ల వెంకటేశ్వర రావు, సాంబశివరావు, బలరామ సింగ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మేకల శ్యామ్, శ్వేతలకు ప్రముఖుల ఆశీర్వాదం

విశాలాంధ్ర - బాపట్ల : కర్లపాలెం విశాలాంధ్ర విలేకరి సోదరుడు మేకల శ్యామ్‌బాబు-శ్వేత వివాహ వేడుక పొన్నూరులోని పరందామయ్య ఫంక్షన్ హాల్‌లో శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, ఎమ్మెల్యే కోన రఘుపతి, టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ, సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, సీనియర్ నాయకులు జేటీ శ్రీధర్, బీజేపీ యువమోర్చా రాష్ట్ర ట్రెజరర్ కృష్ణచైతన్య, పేర్లీ గ్రూప్స్ చైర్మన్ పేర్లీ సునీల్‌కుమార్, మార్కెట్ యార్డు చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీపీ యారం వనజ,మోపర్తి జాన్, యువ పారిశ్రామికవేత్త కాటి విజయ్, మీడియా ప్రముఖులు,ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. హైద్రాబాద్‌కు చెందిన కీస్ ఏలీయా బృందం సంగీతం అలరించింది.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : స్థానిక ఎన్.హెచ్ 216 బై పాస్ రోడ్డులో మన్నం అపార్ట్మెంట్స్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. చీరాల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కావూరి రమణారెడ్డి,మరొక వ్యక్తితో కలిసి ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఆటో గుద్ది ప్రమాదం జరిగినట్లు సమాచారం. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరూ తీవ్రగాయాల పాలయ్యారు.విషయం తెలుసుకున్న పోలీసులు వారిని చీరాల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బీసీలపై వైసీపీ కపట ప్రేమ

విశాలాంధ్ర - బాపట్ల : బీసీలపై వైసీపీ ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తూ నమ్మకద్రోహం చేసిందని మాజీమంత్రి కొనకళ్ల నారాయణ తెలిపారు. పట్టణంలోని ఎం.ఎస్.ఆర్ కళ్యాణ మండపంలో తెదేపా బీసీ విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ నమ్మక ద్రోహంపై ఐక్య పోరాటం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో 140 కులాలు,50శాతం జనాభాతో రాష్ట్రానికి వెన్నుముకగా ఉన్న బీసీలు ప్రభుత్వాన్ని స్థాపించగలమని తేడా వస్తే కుల్చగలమన్నారు. ఎన్నికలు అనగానే ప్రతి రాజకీయ పార్టీలు బీసీలను వాడుకొని వాడుకోవటమే గాని ఉపయోగపడటం లేదన్నారు. రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ జనాభాలో 50 శాతం ఉన్న బీసీలకు అసెంబ్లీలో స్థానం ఏంటి అని ప్రశ్నించారు. గత ఎన్ని కల్లో వైఎస్ ఆర్సిపి ప్రభుత్వం బీసీలను మభ్యపెట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందన్నారు. పార్లమెంట్ అధ్యక్షుడు,పర్చూరు శాసన సభ్యులు ఏలూరు సాంబశివరావు మాట్లాడుతూ బీసీ పక్ష పాతిని నేను చెప్పుకుంటూ తిరిగేయి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్థానిక సంస్థల్లో 10శాతం రిజర్వేషన్ ఎత్తేశారన్నారు. 16,800 పదవులు బీసీ సోదరులకు దూరం చేశారని బీసీ కార్పొరేషన్ నిధులు ఏమైయ్యాని సబ్ ప్లాన్ నిధులు 75 వేల కోట్లు తినేశారన్నారు. నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ దామాషా పద్ధతిలో 50శాతం ఉన్న బీసీలకు అసెంబ్లీలో ఉన్నత స్థానం కల్పించకుండా వైసీపీ ప్రభుత్వం బీసీలను రాజకీయ ఎత్తు గడగా వాడుకుంటుందన్నారు. జనసేన పార్టీ కోఆర్డినేటర్ నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ బీసీల ఓట్లే ముద్దు,బీసీలు వద్దు అనే ఒంటి పోకడితనంతో వ్యవహరిస్తుందని సామాజిక బస్సు యాత్రతో మరోసారి బీసీలను మభ్పి పెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. చీరాల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఎం.ఎం కొండయ్య మాట్లాడుతూ బీసీ ఓట్ల కోసం రకరకాలుగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కొత్త నాటకానికి తెరలేపిందన్నారు. ఓబీసీ కుల జన గణన చేస్తామని మళ్లీ బీసీలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు.సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ బీసీలను రాష్ట్రంలో రాజకీయంగా అణగదొక్కేందుకు వైసీపీ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని బీసీ నాయకులకు సముచిత స్థానాలు కల్పించలేదన్నారు. రాబోవు ఎన్నికల్లో బీసీలు ఓట్లతో బుద్ధి చెప్పటం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు జేటీ శ్రీధర్, బిసిల అఖిలపక్ష కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫైనల్ పోరు కోసం క్రికెట్ ప్రేమికుల ఎదురుచూపు..

విశాలాంధ్ర - చీరాల రూరల్ : అపును అప్పుడెప్పుడో ఎం.ఎస్ ధోని సారథ్యంలో 2011లో భారత్‌లో జరిగిన వన్డే ప్రపంచ కప్ క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచి ప్రపంచ కప్పును ముద్దాడిన ఘట్టం తిరిగి ఆవిష్కృతం కావాలని భారతీయ క్రికెట్ ప్రేమికుల కోరిక. 2023లో స్వదేశంలో జరుగుతున్న ప్రపంచ కప్ పోటీల్లో లీగ్ దశలో అపజయ మెరుగని జట్టుగా టేబుల్ టాప్ పొజిషన్‌లో నిలిచి నాకౌట్ దశలో సెమీ ఫైనల్లో పోరాటయోధులుగా పేరు గాంచిన న్యూజిలాండ్‌ను మట్టి కరిపించి సగర్వంగా ఓటమెరుగని జట్టుగా ఫైనల్లోకి ప్రవేశించిన టీమిండియా జట్టు ముక్కుతూ మూల్గుతూ ఫైనల్‌కు చేరిన ఆస్ట్రేలియాతో అమీ తుమీకి సిద్ధమైంది. ఈ ఒక్క అడుగులో విజయ కేతనం ఎగురవేసి ప్రపంచ కప్‌ను ముద్దాడాలనే సగటు భారతీయుడి నిరీక్షణ ఫలించి టీం ఇండియా చిరస్మరణీయ విజయం అందుకోవాలని ప్రతి ఒక్కరి ఆకాంక్ష.ఒకే ఒక్క విజయం సాధించి ప్రపంచ కప్పును ఒడిసి పట్టాలని నిలువెల్లా కనులు చేసుకుని ప్రతి ఒక్కరూ ఎదురు చూస్తున్నారు.చీరాల నియోజకవర్గ వైకాపా ఇంఛార్జి కరణం వెంకటేష్ ఆదేశానుసారం క్రికెట్ ప్రియుల కోసం ఎస్.ఆర్.అండ్.పీ.ఎం హైస్కూల్‌లోని ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో పెద్ద తెరపై క్రికెట్‌ను విక్షించేలా ఏర్పాట్లు చేశారు.

వికిసిత్ భారత్ సంకల్ప యాత్ర జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - బాపట్ల : వికిసిత్ భారత్ సంకల్ప యాత్ర ను జిల్లాలో జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై డివిజన్, మండల స్థాయి అధికారులతో స్థానిక కలెక్టరేట్ నుంచి శనివారం వీక్షణ సమావేశం ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై పట్టణ, గ్రామాలలో విస్తృతమైన ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈనెల 26 నుంచి జనవరి 26వ తేదీ వరకు జిల్లాలోని 459 పంచాయతీలలో యాత్ర సాగుతుందన్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం నుంచి నాలుగు వాహనాలు జిల్లాకు వస్తున్నాయని చెప్పారు. జిల్లాస్థాయిలో 37 మంది అధికారులతో ప్రత్యేక కమిటీ నియమించామన్నారు. అదే మాదిరిగా మండల స్థాయిలోనూ ఎంపీడీవోలు కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, గృహ నిర్మాణ శాఖ పిడి ప్రసాద్, డి ఆర్ డి ఏ పి డి అర్జున్ రావు, డిపిఓ డి రాంబాబు, వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఎస్ విజయమ్మ, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ విద్యాసాగర్, పి ఆర్.ఎస్.ఇ హరే రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నిధుల వివరాలు తెలియపరచాలి

విశాలాంధ్ర - వేమూరు : మండల పరిషత్ కార్యాలయానికి, ప్రభుత్వం నుంచి మంజూరు చేసిన నిధులు, ఖర్చుల వివరాలు తెలియపరచాలని చావలి ఎంపీటీసీ సభ్యులు గాజుల నగేష్ ఇంచార్జ్ ఎంపీడీవో అనురాధకు వినతిపత్రం అందజేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోను కలిసి 2020-21,2022-23 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం నుంచి వచ్చిన గ్రాంట్ వివరాలు,మండల పరిషత్ గ్రాంట్ వివరాలు,ఆయా నిధులు దేనికి ఖర్చు చేసింది పూర్తి వివరాలతో అందించాలని సమాచార హక్కు చట్టం ద్వారా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ నిధులు, ఖర్చులు వివరాలు ఎంపీటీసీ సభ్యులకు కూడా తెలియనివ్వడం లేదని, తన ప్రాదేశిక నియోజకవర్గంలో ఎటువంటి నిధులు అందించలేదన్నారు. మండల పరిషత్ నిధులు ఎక్కడ ఖర్చు చేస్తున్నది కూడా కనీసం సభ్యులకు కూడా తెలియనికపోవడం శోచనీయమన్నారు. దీనిపై సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు అందించాలని కోరినట్లు ఎంపిటిసి గాజుల నగేష్ తెలియజేశారు.

కేంద్ర పథకాలు రాష్ట్ర పథకాలని చెప్పుకోవడం విచారకరం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలకు అందిస్తున్న పథకాలను కూడా తామే ఇస్తున్నామని చెప్పుకోవడం విచారమకరమని బిజెపి యువ మోర్చ జిల్లా కార్యదర్శి బొర్రు శివ పోతురాజు అన్నారు. శనివారం ఆయన స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి రూ.6వేల కోట్ల ఖర్చుతో 17లక్షల మెట్రిక్ టన్నుల ఆహార పదార్థాలను అందిస్తుందని ఆవాహనాలకు కూడా కేంద్రమే రాయితీస్తుందన్నారు. అలాంటి వాహనాలపై ప్రధాని నరేంద్ర మోడీ చిత్రం లేకపోవడం విచారకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రైతుబంధు పథకం ద్వారా ప్రతి రైతుకు రెండువేల రూపాయలు ఇస్తుంటే అది కూడా తామే ఇస్తున్నట్లు ప్రకటించుకోవడం సిగ్గుచేటు అన్నారు. డిసెంబరు 2వ తేదీ కల్లా రేషన్ వాహనాలపై ప్రధాని బొమ్మ ఉంచాలన్నారు.

భూ హక్కు భూ రక్ష.. ప్రజలకు వరం

విశాలాంధ్ర - కర్లపాలెం : వైఎస్సార్ జగనన్న సంపూర్ణ భూ హక్కు భూ రక్ష కార్యక్రమం ప్రజలకు ఒక వరమని ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు అన్నారు. కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామ సచివాలయంలో జరిగిన గ్రామ సభలో సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు పాల్గొని వైఎస్సార్ జగనన్న సంపూర్ణ భూ హక్కు భూ రక్ష స్వామిత్వ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు సచివాలయం సిబ్బందికి సూచనలు,సలహాలు తెలిపారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గ్రామాలలో పోలాలకు సర్వే చేయటమే కాకుండా పటిష్టంగా నివాస స్థలాలు కూడా సర్వే చేసి ప్రజలకు శాశ్వత భూ హక్కు కల్పించుటకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమని ప్రవేశపెట్టారన్నారు. సాంబశివరావు మట్లాడుతూ వైఎస్ఆర్ జగనన్న భూ హక్కు భూ రక్ష స్వామిత్వ అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ప్రజలు నివాస స్థలాలపై ఉన్న భూ సమస్యలు కూడా పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు గ్రామస్తులకు ఈ కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ పి.వెంకటేశ్వరరావు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

కరణం కోలుకోవాలని ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - చీరాల : రోడ్డు ప్రమాదానికి గురైన కరణం వెంకటేష్ త్వరగా కోలుకోవాలని మాలధరించి దీక్ష పూర్తి చేశానని హచ్ రమేష్ తెలిపారు. శనివారం వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ త్వరగా కోలుకుని ప్రజల మధ్యలోకి రావాలని హచ్ రమేష్ శబరిమల వెళ్లి వెంకటేష్ పేరుపై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల రోడ్డు యాక్సిడెంట్ అయి హైదరాబాద్ యశోద హాస్పిటల్‌లో సర్జరీ అనంతరం బంజారాహిల్స్‌లో విశ్రాంతి తీసుకుంటున్న కరణం వెంకటేష్ త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల మధ్యకు రావాలన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచే నాయకుడు కరణం వెంకటేష్ అన్నారు.

ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - రేపల్లె : ఓటు హక్కుపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ మల్లికార్జున్ రావు తెలిపారు. ఏ.బీ.ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన ఓటర్ అవగాహన కార్యక్రమంలో తహసీల్దార్, కమిషనర్ విజయసారథి, పట్టణ ఎస్సై పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున రావు మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరులకు అవగాహన, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎందుకు కలిగి ఉండాలనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా 18 సంవత్సరాలు వయసు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును ఎలా నమోదు చేసుకోవాలి అనే అంశాన్ని వివరించారు. ఓటు హక్కు పొందటం సామాజిక బాధ్యత అన్నారు. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు ఓటు ఎంతో కీలకంగా ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటి వరకు ఓటరుగా నమోదు కాకపోతే డిసెంబర్ 9వ తేదీ వరకు ఓటరుగా నమోదు చేసుకోవచ్చన్నారు. రేపల్లె నియోజకవర్గంలో 264 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని చెప్పారు.ప్రతి బూత్ లోనూ బూత్ లెవెల్ అధికారులు ఓటర్ మార్పులు చేర్పులు తొలగింపులకు చేయనున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.